తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 302 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 15 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



# భారీగా పడిపోయిన ఎడిబుల్ అయిల్ దిగుమతులు


పామాయిల్ ధరలు పెరిగే ఛాన్స్..!

2 లో..

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): దేశంలో ఎడిబుల్ ఆయిల్ దిగుమతులు భారీగా తగ్గుతున్నాయి. గతేడాదితో పోలిస్తే జనవరిలో 28శాతం తగ్గి 1.2 మిలియన్ టన్నులకు చేరాయని సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ తెలిపింది.

## జోరుగా కొనసాగుతున్న కొత్త వీసీ నియామకం ప్రక్రియ

పది వీసీ స్థానాలకు గానూ 1,382 దరఖాస్తులు



.. వివరాలు 2లో

## కొనసాగుతున్న మున్సిపల్ కమిషనర్‌ల బదిలీల పర్వం

114 మందిని బదిలీ చేస్తు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం



.. వివరాలు 2లో



## రాష్ట్రంలో రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రవేశపెడతాం

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

భారీ మొత్తంలో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం ఒక నేరం

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో భారీ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంలో అవకతవకలకు గురైన నిధులను రాబట్టేందుకు రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రవేశపెడతామని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రకటించారు. రెవెన్యూ రికవరీ చట్టం అమలు చేయడం జోక్ కాదు. ఇది అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే చర్యలోకి

మిగతా 2 లో

# నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

13,444 మంది కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసిన సీఎం




2 లో..

## రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయనున్న సోనియా గాంధీ

రాజస్థాన్ నుంచి సోనియా గాంధీ నామినేషన్ దాఖలు



.. వివరాలు 2లో





## రాజ్యసభకు పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్


ఖరారైన రేణుకాచౌదరి, అనిల్‌కుమార్ యాదవ్ పేర్లు

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ తరపున తెలంగాణ నుంచి రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. రేణుకాచౌదరి, అనిల్‌కుమార్ యాదవ్ పేర్లను ఖరారు

మిగతా 2 లో

## శాసనసభ వద్ద అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదం

కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు నిరసన





## ప్రతి విద్యార్థికి ప్రత్యేకమైన 12-అంకెల ID

PAAR ID ప్రపంచ పత్రంగా ఉండబోతుందని ఉద్ఘాటించిన విద్యా శాఖ మంత్రి

.. వివరాలు 2లో

## తెలంగాణ సచివాలయానికి ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టద్దు

ఈ నిర్ణయాన్ని ఖండిస్తున్నట్లు పల్లా రాజేశ్వర్ రెడ్డి వెల్లడి



.. వివరాలు 2లో

# భారీగా పడిపోయిన ఎడిబుల్ ఆయిల్ దిగుమతులు..!

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): దేశంలో ఎడిబుల్ ఆయిల్ దిగుమతులు భారీగా తగ్గుతున్నాయి. గతేడాదితో పోలిస్తే జనవరిలో 28శాతం తగ్గి 1.2 మిలియన్ టన్నులకు చేరాయని సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ తెలిపింది. జనవరి 2023లో కూరగాయల నూనె దిగుమతులు 1.661 మిలియన్ టన్నులుగా రికార్డయ్యాయి. భారతదేశం ప్రపంచంలోనే ప్రముఖ విజిటెబుల్ ఆయిల్‌ను అత్యధికంగా దిగుమతి చేసుకుంటుంది. ప్రస్తుత సంవత్సరం మొదటి త్రైమాసికం (నవంబర్-జనవరి)లో మొత్తం దిగుమతులు 23 శాతం తగ్గి 3.67 మిలియన్ టన్నులకు చేరాయి. అంతకు ముందు సంవత్సరం ఇదే త్రైమాసికంలో 4.773 మిలియన్ టన్నులు ఉన్నాయి. సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (%ూజూూ%) ప్రకారం.. ఈ ఏడాది జనవరిలో మొత్తం విజటబుల్ నూనెలలో దాదాపు 782,983 టన్నుల పామాయిల్, 408,938 టన్నుల సాఫ్ట్ ఆయిల్ దిగుమతి అయ్యాయి.



ఫిబ్రవరి 1 నాటికి మొత్తం ఎడిబుల్ ఆయిల్స్ స్టాక్ 2.649 మిలియన్ టన్నులుగా ఉన్నది. ఇది క్రితం సంవత్సరంతో పోలిస్తే 7.64 శాతం తగ్గింది. తక్కువ ఉత్పత్తి, ప్రపంచంగా ఆర్థిక సమస్యలు, సరఫరా పరిమితుల కారణంగా ప్రస్తుతం తక్కువగా ఉన్న ఎడిబుల్ ఆయిల్స్ ధరలు ఈ ఏడాది పెరగవచ్చని సాల్వెంట్ అసోసియేషన్ అంచనా వేసింది. మలేషియా, ఇండోనేషియా దేశాలు ఎడిబుల్ ఆయిల్‌కు అత్యధికంగా ఉత్పత్తి చేస్తుంటాయి. అయితే, ఈ రెండు దేశాలు ఎడిబుల్ ఆయిల్‌ను బయో డీజిల్ ఉత్పత్తికి మళ్లించింది. దీంతో పామాయిల్ లభ్యత తగ్గుతున్నది. దీంతో ధరలు పెరిగే అవకాశం ఉందని సాల్వెంట్ అసోసియేషన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నది. భారతదేశం ప్రధానంగా ఇండోనేషియా, మలేషియా నుంచి పామాయిల్, అర్జెంటీనా నుంచి సోయాబీన్‌తో సహా తక్కువ మొత్తంలో క్రూడ్ సాఫ్ట్ ఆయిల్‌ను దిగుమతి చేసుకుంటుంది. సన్‌ఫ్లవర్ ఆయిల్ ఉక్రెయిన్, రష్యా నుండి దిగుమతి అవుతుంది.

## రాష్ట్రంలో రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రవేశపెడతాం

మొదటి పేజీ తరువాయి

వస్తుంది. భారీ మొత్తంలో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడం ఒక నేరం అయితే, డ్యామ్‌లు, రిజర్వాయర్లు, బ్యారేజీల నాణ్యతలో రాజీ పడడం మరో అంశం. ఇది భారీ మొత్తంలో ప్రభుత్వ నిధులను వృధా చేయడంతో సమానం. అయితే, నిధులను రికవరీ చేసేందుకు ఎవరికి చట్టాన్ని అమలు చేస్తారనే దానిపై స్పష్టత లేదు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టు రూపశిల్పిని తానేనని చెప్పుకొంటున్న తరుణంలో అయోమయంలో ప్రజలు ఉన్నారు. ఇదే విషయమై ప్రతిపక్ష నేతలు ప్రశ్నలు సంధించినా కేసీఆర్ సరైన సమాధానం చెప్పలేకపోయారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన తర్వాత కాంగ్రెస్ ఇప్పుడు గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలను తవ్వి తీస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ ప్రతిపాదిత 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంలో విఫలమైనందున ప్రయోజనం లేకపోయిందనేది వాస్తవం. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఇప్పటికే రూ.98 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని, అయితే కనీసం సమానమైన ఎకరాలకు కూడా ఇవ్వలేకపోయిందని కాంగ్రెస్ ఆరోపించింది. మేడిగడ్డ బ్యారేజీ స్థలాన్ని సందర్శించిన కాంగ్రెస్ నేతలు పిల్లర్ల పగుళ్లను, పూడికతీతను పరిశీలించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ, విజిలెన్స్ అధికారులు కూడా నిర్మాణంలో తప్పులు గుర్తించి నిధులు స్వాహా చేసినట్లు ప్రకటించారు. ఇప్పుడు ప్రజాధనం వృథా అయితే ఎవరు బాధ్యులు. మేడిగడ్డ విషయంలో రేవంత్ రెడ్డి ఒక్కసారిగా రంగంలోకి దిగితే.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ నేతలు రోడ్లపైకి వచ్చి నినాదాలు చేశారు. అధికారులపై చర్యలు తీసుకోవాల్సి వస్తే, ఆ బాధ్యతను సౌకర్యవంతంగా కేసీఆర్‌పైకి నెట్టి, తమను ఎందుకు నష్టానికి గురిచేస్తున్నారంటూ కోర్టులను కూడా ఆశ్రయించారు. మరి ఇలాంటి పరిస్థితుల్లో రెవెన్యూ రికవరీ చట్టం పేరుతో ఎవరిని టార్గెట్ చేస్తారో చూడాలి.

## శాసనసభ వద్ద అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదం



హైదరాబాద్, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ శాసనసభలో అధికార కాంగ్రెస్‌కు, ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు వాగ్వాదం చోటు చేసుకుంది. అసెంబ్లీలో కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు బయటకు వచ్చారు. కేసీఆర్ నల్గొండ సభలో చేసిన వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి బాష పైన బీఆర్ఎస్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. అనంతరం మీడియా పాయింట్ వద్దకు వెళ్తుండగా పోలీసులు, మార్షల్స్ వారిని అడ్డుకోవడంతో భారాస ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేసి వారితో వాగ్వాదానికి దిగారు. సభ జరుగుతున్నప్పుడు మీడియా పాయింట్ వద్దకు అనుమతులు ఉండవని పోలీసులు చెప్పగా ఆ ఉత్తర్వులు చూపాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. సభలో మాట్లాడేందుకు మైక్ ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా పాయింట్ వద్ద వెళ్లే అవకాశం లేదా.. అని వారు ప్రశ్నించారు. బారికేడ్లు అడ్డుగా పెట్టడంతో అక్కడే బైఠాయించి నిరసన కొనసాగించారు. కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్‌రెడ్డి, కడియం శ్రీహరి తదితరులు ఈ నిరసనలో పాల్గొన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఎమ్మెల్యేల గొంతు నొక్కి ఎమ్మెల్యేలపై ఆంక్షలు ఎందుకని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇక్కడ ఎందుకు 3-4వేల మంది పోలీసులను మోహరించారని ఆరోపించారు. మీడియా పాయింట్ వద్ద మాట్లాడేందుకు అనుమతి ఇస్తారా లేద కంచెలు బద్దలు కొట్టాలా? అని పాడి కౌశిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తాం

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ యువత ఉద్యోగాలు సాధించడం సంతోషంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎల్బీ స్టేడియంలో ఉద్యోగాలు సాధించిన 13,444 మంది కానిస్టేబుల్ అభ్యర్థులకు ఆయన నియామక పత్రాలను అందజేశారు. అనంతరం సీఎం మాట్లాడారు. తెలంగాణ కోసం పోరాడిన యువత ఈరోజు ఉద్యోగాలు సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. సీఎంగా ప్రమాణం చేసినప్పుడు వచ్చిన ఆనందం మీకు ఉద్యోగ నియామక పత్రాలు ఇస్తున్నప్పుడు వస్తోందన్నారు. రాష్ట్రంలో యువత ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నుంచి గట్టెక్కిస్తామని సీఎం అన్నారు. స్వరాష్ట్రం వచ్చాక బాధలు తీరుతాయని నిరుద్యోగులు ఆశించారన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయాలని గత ప్రభుత్వానికి తొమ్మిదన్నరేళ్ల పాటు ఆలోచన రాలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అధికారులతో సమీక్షించి ఉద్యోగాల భర్తీకి అన్ని ఆటంకాలు తొలగించామన్నారు. నిరుద్యోగులు అధైర్యపడకండి, మీ సమస్యలు పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చారు. తెలంగాణలో 15441పోలీసు ఉద్యోగాల న్యాయపరమైన సమస్యలను పరిష్కరించి తమ ప్రభుత్వం నియామకపత్రాలను అందజేస్తుందన్నారు. బుధవారం 13500 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామన్నారు. రేపు మరో 2వేల మందికి నియామకపత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు.

## ప్రతి విద్యార్థికి ప్రత్యేకమైన 12-అంకెల ID




న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (APAAR) అనేది నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (NEP) మరియు నేషనల్ క్రెడిట్ అండ్ క్వాలిఫికేషన్స్ ఫ్రేమ్‌వర్క్ (NCrF)కి అనుగుణంగా ప్రవేశపెట్టబడిన పరివర్తనాత్మక చొరవ. ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేకమైన మరియు శాశ్వతమైన 12-అంకెల IDని కేటాయించడం ద్వారా, వారి విద్యావిషయక విజయాలను ఒకే చోట ఏకీకృతం చేయడం ద్వారా భారతదేశం అంతటా విద్యార్థులకు ఏకీకృత మరియు ప్రాప్యత చేయదగిన విద్యా అనుభవాన్ని అందించడం దీని లక్ష్యం. APAAR వన్ నేషన్ వన్ స్టూడెంట్ ఐడి కార్డ్‌పై మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన నేషనల్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించిన విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, దేశంలోని విద్యార్థులకు APAAR ID ఎలా ఆశావహ మరియు ప్రపంచ పత్రంగా ఉండబోతుందో ఉద్ఘాటించారు. APAAR అనేది కొత్త డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, DPI అని ఆయన అన్నారు. ఇటీవలి సంవత్సరాలలో దేశంలో అభివృద్ధి చేయబడిన అనేక ముఖ్యమైన DPIల ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, 16 దేశాలలో 53 అటువంటి DPIలు అభివృద్ధి చేయబడ్డాయి మరియు వాటిలో 19 భారతదేశంలో ఉన్నాయి. 25 కోట్ల APAAR IDలు ఇప్పటికే APAAR IDలను సృష్టించినందున, ఇప్పుడు పూర్తి వేగం పుంజుకున్న డిజిటల్ ఇండియాను ఊహించినందుకు ప్రధాని నరేంద్ర ప్రధాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అతను APAAR IDలు, అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్ మరియు డిజిలాకర్ యొక్క ఇంటర్‌కనెక్టివిటీ యొక్క ప్రాముఖ్యతను కూడా నొక్కిచెప్పాడు, ఇది కార్యకలాపాల సౌలభ్యాన్ని సృష్టిస్తుంది. స్వయం, దీక్ష మొదలైన ఇతర ముఖ్యమైన డిజిటల్ ఆస్తులను కూడా ఆయన ప్రస్తావించారు.

## జోరుగా కొనసాగుతున్న కొత్త వీసీ నియామకం ప్రక్రియ

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీల వైస్ చాన్సలర్ల పదవీకాలం ముగియనుండటంతో కొత్త వీసీ నియామకం ప్రక్రియ జోరుగా కొనసాగుతుంది. తెలంగాణలోని యూనివర్సిటీల్లో వైస్ చాన్సలర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీచేసింది. పది యూనివర్సిటీలకు సంబంధించి వీసీ పోస్టుల కోసం హైయర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ దరఖాస్తులు స్వీకరించింది. దీంతో పెద్ద ఎత్తున దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఉస్మానియా యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, జేఎన్టీయూ, కాకతీయ యూనివర్సిటీ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ వీసీల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానించింది ఉన్నత విద్యా మండలి. అలాగే, శాతవాహన యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ, జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీల వీసీల పోస్టులకు దరఖాస్తులు స్వీకరించింది. ఫిబ్రవరి 12వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు వీసీ పోస్ట్ కోసం అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని ఉన్నత విద్యామండలి సూచించింది. అప్లికేషన్ తో పాటు అవసరమైన అన్ని పత్రాలను జత చేసి రిజిస్టర్ పోస్టు చేయాలని పేర్కొంది. జనవర 28 నుంచి ఫిబ్రవరి 12 వరకు అప్లికేషన్లు తీసుకోగా పది విశ్వవిద్యాలయాలకు గానూ 1,382 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల్లో కొంతమంది ఒక్క యునివర్సిటీ వీసీ కాకుండా, ఏదో ఒక యూనివర్సిటీకి రాకపోతుందా అని, రెండు అంతకుమించి వర్సిటీ వీసీ పోస్టుల కోసం కూడా దరఖాస్తు చేసుకున్నారు. అత్యధికంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటికి 208 అప్లికేషన్లు రాగా, కనిష్టంగా జేఎన్ఏఎఫ్ఏయూకు 51 దరఖాస్తులు వచ్చాయి. వీసీ దరఖాస్తుల స్వీకరణ ముగియడంతో వాటి స్క్రూటిని ప్రక్రియను ఉన్నత విద్యా మండలి ప్రారంభించింది. వీటిని వడపోసి ప్రభుత్వానికి నివేదించనుంది. దీనికి అనుగుణంగా వైస్ చాన్సలర్ సెర్చ్ కమిటీ ఏర్పాటు ప్రక్రియను కూడా ప్రారంభించారు. విశ్వవిద్యాలయాల్లో ఎగ్జిక్యూటివ్ కమిటీల సమావేశాలు జరిపి, నామినీల నియామకం పూర్తి చేస్తారు. %ఖ+జ% నామీనిల కోసం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం లేఖ రాశారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుంచి నామినిల జాబితా రాగానే ముగ్గురు సభ్యులతో యునివర్సిటీకి ఒక సెర్చ కమిటీ నియమిస్తారు. ఆ తర్వాత వీసీ పోస్టుల కోసం వచ్చి దరఖాస్తుల్లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ స్టార్ట్ అవుతుంది. వైస్ చాన్సలర్లను నియామకాన్ని వేగవంతంగా పూర్తి చేసి విశ్వవిద్యాలయాల్లోని సమస్యలకు చెక్ పెట్టాలని సర్కార్ భావిస్తోంది.

## కొనసాగుతున్న మున్సిపల్ కమిషనర్‌ల బదిలీల పర్వం

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల ముందు మున్సిపల్ కమిషనర్‌ల బదిలీల పర్వం కొనసాగుతున్నాయి. మంగళవారం 40 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ వెంటనే బుధవారం మరో 74 మందిని ప్రభుత్వం బదిలీ చేస్తు ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్ర పురపాలక శాఖ కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ బదిలీలు చేపట్టింది. ప్రభుత్వం తెలంగాణ పంచాయతీరాజ్ శాఖలో కూడా భారీగా బదిలీలు చేసింది. గ్రామీణాభివృద్ధి శాఖలో మొత్తం 105 మంది అధికారులను బదిలీ చేశారు. సోమవారం జారీ చేసిన ఉత్తర్వులతో సీఈవో, డీఆర్డీవో, అడిషనల్ డీఆర్డీవో, డీపీవోలను బదిలీ చేశారు. 14 మంది ఎక్సైజ్ సూపరింటెండెంట్లును తెలంగాణ అబ్కారీశాఖలో బదిలి చేశారు. ఇద్దరు ఉప కమిషనర్లతో పాటు 9 మంది సహాయ కమిషనర్లకు ప్రభుత్వం బదిలీ ఉత్తర్వులు ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 132 మంది తహశీల్దార్లు బదిలీ అయ్యారు. వారితో పాటు 32 మంది డిప్యూటీ కలెక్టర్‌లు (ఆర్డీవో) లు బదిలీ చేశారు.

## రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయనున్న సోనియా గాంధీ

తీన్మార్ న్యూస్ వెబ్ డెస్క్, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. ఆమె బుధవారం కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన రాజస్థాన్ నుంచి ఆమె నామినేషన్ దాఖలు చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రం నుంచి ఆ పార్టీ సీనియర్ మహిళా నేత రేణుకా చౌదరి, బీహార్ నుంచి అఖిలేష్ యాదవ్, హిమాచల్ ప్రదేశ్ నుంచి అభిషేక్ మను సింఘ్వీ, మహారాష్ట్ర నుంచి చంద్రకాంత్ హండోరేలు పోటీ చేస్తారని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిర్ణయించారని, ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. కాగా నామినేషన్ పత్రాలు సమర్పించేందుకు బుధవారం సోనియా గాంధీ జైపూర్‌కు చేరుకున్నారు. ఆమె వెంట వెంట రాహుల్, ప్రియాంక కూడా ఉన్నారు. విమానాశ్రయంలో వారికి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ స్వాగతం పలికారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఆమె తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ ఎన్నికతో తొలిసారి ఆమె పెద్దల సభలో అడుగుపెట్టనున్నారు. ప్రస్తుతం ఆమె యూపీలోని రాయ్‌బరేలీ నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆమె పోటీ చేయడంలేదు. కాగా, రాజస్థాన్ నుంచి ఖాళీ అవుతున్న మూడు రాజ్యసభ స్థానాలకు ఈ నెల 27న ఎన్నికలు జరగనున్నాయి. అందులో ఒకటి కాంగ్రెస్‌కు దక్కనుంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో ఈ స్థానానికి ఎన్నిక జరుగుతోంది. గాంధీ కుటుంబం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యే రెండో నేతగా సోనియా నిలవబోతున్నారు. 1964 ఆగస్టు నుంచి 1967 ఫిబ్రవరి వరకూ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పెద్దల సభ సభ్యురాలిగా ఉన్నారు.

## తెలంగాణ సచివాలయానికి ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టద్దు

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 14 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సచివాలయానికి ఎదురుగా ఉన్న స్థలంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాలని నిర్ణయించి ప్లాన్ చేసిందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓ లేఖ రాశారు. ఈలోపు ఎన్నికలు రావడం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కానీ ఇప్పుడు ఆ ప్రదేశంలో దివంగత నేత రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడానికి ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఈ నిర్ణయాన్ని తాము ఖండిస్తున్నామని అన్నారు. తెలంగాణ ఉద్యమ అస్థిత్వాన్ని మరుగుపరిచే విధంగా, తెలంగాణ ఆనవాళ్లు తుడిచివేసే విధంగా కాంగ్రెస్ పలు కార్యక్రమాలు చేస్తోందని మండిపడ్డారు. ఆంధ్ర వలస వాదుల, ప్రవాస ఆంధ్ర మేధావుల సలహాలతో తెలంగాణ తల్లిని కించపరుస్తున్నారని అన్నారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన కాకతీయులను, గోల్కొండ నవాబులను ఇప్పటికే కించపరుస్తూ మాట్లాడారని ధ్వజమెత్తారు. సచివాలయంలో ఎదురుగా ఉన్న స్థలంలో వెంటనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టాలని కోరారు. అక్కడ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విరమించుకోవాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## రాజ్యసభకు పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి

చేసింది. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటన జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభలో కాంగ్రెస్‌కి ఉన్న బలం ప్రకారం రెండు రాజ్యసభ సీట్లు దక్కనున్నాయి. కర్ణాటకలో ఖాళీ అవుతున్న మూడు స్థానాల నుంచి సయ్యద్ నాసిర్ హుస్సేన్, అజయ్ మాకెన్, జి.సి.చంద్రశేఖర్, మధ్యప్రదేశ్ నుంచి అశోక్ సింగ్ పోటీ చేయనున్నారు. నామినేషన్ల దాఖలు చేయడానికి ఈ నెల 15 వరకు గడువు ఉంది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# విదేశాంగ విధానం వివేకమైనదేనా?

నేడు యుద్ధ భయ పరిస్థితుల మధ్య ప్రపంచ ప్రజలు జీవిస్తున్నారు. అమెరికా –రష్యాల మధ్య ప్రపంచ ఆధిపత్య పోరాటం, అందులో భాగంగా ఉత్పన్నమైన ఉక్రెయిన్ –రష్యా యుద్ధం, అందులో అమెరికా జోక్యం, ఉత్తర– దక్షిణ కొరియాల మధ్య యుద్ధ వాతావరణం, అందుకు కారమైన అమెరికా విధానం, తైవాన్ స్వతంత్ర దేశమంటూ చైనాకి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్న అమెరికా, పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడి, అందుకు అమెరికా మద్దతు, ఇరాన్ పై అమెరికా బెదిరింపులు, చైనా–అమెరికాల మధ్య వైరం, భారత్– చైనాల మధ్య సరిహద్దుల వివాదం, సైనిక ఘర్షణలు, భారత్– పాకిస్తాన్ల మధ్య యుద్ధ వాతావరణ పరిస్థితులు ప్రజల భయానికి కారణాలుగా ఉన్నాయి. సోవియట్ యూనియన్ పతనం తర్వాత అమెరికా ప్రపంచ అగ్రరాజ్యంగా కొనసాగుతూ వచ్చింది. పుతిన్ రష్యా అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఆర్థిక సంక్షోభం నుండి బయటపడి అమెరికాతో పోటీకి దిగి బ్రెజ్నేవ్ కాలం నాటి ఒక అగ్రరాజ్యగా మారి అమెరికాతో అనేక విషయాల్లో పోటీపడటం ప్రారంభించింది. ఉక్రెయిన్, రష్యా యుద్ధం అగ్రరాజ్యాల ఆధిపత్య పోరులో భాగమే. అంతేకాకుండా ఈ యుద్ధం పెట్టుబడిదారీ దేశాల మధ్య వైరుధ్యాలను కూడా పెంచింది. మరోసారి ప్రపంచాన్ని యుద్ధ జ్వాలల భయానికి గురి చేస్తున్నది. అగ్రరాజ్యాల ఆధిపత్య పోరులో భారత దేశం ఎలాంటి పాత్ర పోషిస్తున్నది, అది దేశ ప్రయోజనాలను కాపాడుతుందా, ప్రమాదంలోకి నెడుతుందా అన్నది ప్రజలకు అవగాహన అవసరం.1947 ఆగస్టులో అధికార మార్పిడి జరిగిన తర్వాత భారత్ తొలి ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ ప్రమాణ స్వీకారం చేశారు. బ్రిటన్ నాయకత్వాన వున్న కామన్వెల్త్‌లో సభ్యత్వం స్వీకరించి వలస పాలకుల ఎడల విశ్వాసం ప్రకటించారు. వలస పాలకుల విదేశాంగ విధానం స్థానంలో అలీన విధానాన్ని కొనసాగిస్తానని, తూర్పు– పశ్చిమం మధ్య సమాంతరంగా విదేశాంగ విధానం ఉంటుందని, పెట్టుబడిదారీ, సోషలిస్టు ఆర్థిక విధానాలు దేశంలో అమలు జరుపుతామని నెహ్రూ ప్రభుత్వం ప్రకటించింది. ఆ కాలంలో అమెరికా సామ్రాజ్యవాద, ఆధిపత్య విధానాలకు వ్యతిరేకంగా స్టాలిన్ నాయకత్వాన సోవియట్ యూనియన్ సోషలిస్టు ఆర్థిక విధానాలు విజయవంతంగా అమలు జరుపుతూ ఉండడం, చైనాలో మావో నాయకత్వాన విప్లవం విజయం అంచుకు చేరటం, అనేక దేశాల ప్రజలు మార్క్సిజం, సోషలిస్టు ఆర్థిక విధానాలకు ఆకర్షితులై తమ దేశాల్లో కూడా అలాంటి ఆర్థిక విధానాలు అమలు జరపాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలు ప్రారంభించారు. భారత దేశం కూడా ఇందుకు మినహాయింపు కాదు.ఈ నేపథ్యం నుండి వచ్చిందే అలీన విధానం. నెహ్రూ సోషలిస్టు ఆర్థిక విధానాలను వ్యతిరేకించకపోవడానికి, సోవియట్ యూనియన్‌తో స్నేహంగా వుండడానికి అదే కారణంగా వున్నది. అలీన విధానం అంటేనే సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించక పోవడం, సోషలిస్ట్ ఆర్థిక విధానాలను పూర్తిగా సమర్ధించకపోవడం. దేశ విభజన తర్వాత కశ్మీర్ ప్రధాన సమస్యగా దేశం ముందుకు వచ్చింది. ప్రత్యేక స్వతంత్ర ప్రతిపత్తి గల రాష్ట్రం కావాలనే డిమాండ్లతో కశ్మీర్ ప్రజల పోరాట నేపథ్యంలో భారత యూనియన్‌లో హిందూ రాజు కశ్మీర్‌ను విలీనం చేశాడు. విలీనం సందర్భంగా ప్రజాభిప్రాయ నిర్ణయం ద్వారా కశ్మీర్ సమస్య పరిష్కారం చేస్తామని నెహ్రూ ప్రభుత్వం ప్రకటించింది. భారత్ – పాకిస్తాన్ మధ్య కశ్మీర్ సమస్య తీవ్ర వివాదానికి దారితీసింది. ప్రజాభిప్రాయ సేకరణను భారత పాలకులు పక్కన పెట్టారు. పాకిస్తాన్ అత్యధికంగా అమెరికాపై ఆధారపడి దాని ఆధిపత్య ధోరణులకు మద్దతు ఇచ్చింది. 1954లో అమెరికా పాకిస్తాన్‌ను సెంట్రల్ ట్రీటీ ఆర్గనైజేషన్ (సెంట్) ఒప్పందంలో మిత్ర దేశంగా చేర్చుకుంది. పాకిస్తాన్‌ను ఎదుర్కోవడానికి సోవియట్ యూనియన్‌తో భారత్ ఒప్పందం చేసుకుంది. అమెరికా సామ్రాజ్యవాదం, ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తున్న మార్క్సిజాన్ని చూసి తీవ్రంగా భయపడుతూ దాన్ని అడ్డుకోవడానికి నీచమైన విధానాలు అవలంబించింది. కమ్యూనిస్టు, సోషలిస్టు దేశాలుగా స్టాలిన్ నాయకత్వాన వున్న సోవియట్ యూనియన్, మావో నాయకత్వాన వున్న చైనాలపై ఇతర దేశాలను రెచ్చగొట్టి ఆ దేశాలతో సంబంధాలు విచ్ఛిన్నం చేయజూసింది. దాని వ్యూహంలో భాగంగా భారత చైనాల మధ్య ఏర్పడిన సరిహద్దు సమస్యను సామరస్యంగా పరిష్కరించుకునే అవకాశం వున్నా అమెరికా దాన్ని అమలు కాకుండా చేసింది. చైనాపై నెహ్రూ ప్రభుత్వంలో శత్రుభావాన్ని సృష్టించి ఆయుధాలు సరఫరా చేస్తాను యుద్ధం చేయమని పరోక్షంగా ప్రేరేపించింది. దాని ఫలితమే 1962లో భారత –చైనా యుద్ధం. దాని పర్యవసానాలు అందరికీ తెలిసిందే. ఈ యుద్ధంలో భారత దేశాన్ని అమెరికా పూర్తిగా సమర్ధించి ఆయుధాలు సరఫరా చేయగా, స్టాలిన్ మరణం తర్వాత రాజకీయ, ఆర్థిక విధానాల్లో మార్పు చెందిన సోవియట్ యూనియన్ తటస్థ వైఖరి అంటూనే పరోక్షంగా నెహ్రూ ప్రభుత్వాన్ని సమర్ధించింది. ఈ యుద్ధానికి ముందు 1955లో నెహ్రూ సోవియట్ యూనియన్ సందర్శించడం, ఆ తర్వాత సోవియట్ పార్టీ కార్యదర్శి కృశ్చేవ్ భారత్‌లో పర్యటించడం అనే నేపథ్యం ఉంది. అత్యధిక జనాభా గల రెండు దేశాల ప్రజల మధ్య సుదీర్ఘ కాలంగా శత్రుభావం ఏర్పడడానికి ఈ యుద్ధం కారణమైంది. భారత్– చైనా యుద్ధం తర్వాత 1965లో భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధం జరిగింది. ఈ యుద్ధం ఎడల అమెరికా ద్వంద్వ వైఖరి అవలంబించుతూ పాకిస్తాన్‌కు అనుకూలంగా వ్యవహరించింది. రష్యా శాంతి దూత పాత్ర చేపట్టి తాష్కండ్‌లో సమావేశం ఏర్పాటు చేసింది. అక్కడ రెండు దేశాల మధ్య ఒప్పందం జరిగి యుద్ధం ముగిసింది. భారత్‌కు బయలుదేరడానికి సిద్ధమవుతూ లాల్ బహుదూర్ శాస్త్రి అక్కడే మరణించారు. శాస్త్రి తర్వాత ఇందిరా గాంధీ ప్రధాని పదవి చేపట్టారు. ఆమె పాలనలో రష్యాతో అనేక సైనిక ఒప్పందాలు జరిగాయి. 1969లో రష్యా సోషల్ సామ్రాజ్యవాదంగా మారింది. 1970లో ఇండియా – సోవియట్ మధ్య జరిగిన స్నేహ, సహకార ఒప్పందం చాలా ముఖ్యమైనది. ఈ ఒప్పందం ద్వారా ఈ రెండు దేశాల్లో ఆంతరంగిక సంక్షోభాలను, విదేశీ దురాక్రమణలను సంయుక్తంగా ఎదుర్కోవడం ఈ ఒప్పందం ముఖ్యలక్ష్యం. ఈ ఒప్పందం జరిగిన తర్వాత పాకిస్తాన్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తూర్పు పాకిస్తాన్‌లో ప్రత్యేక దేశం కోసం ముజిఫర్ రహమాన్ నాయకత్వాన ఆంతరంగిక తిరుగుబాటు ప్రారంభమైంది. ఈ పోరాటానికి ఇందిరా గాంధీ ప్రభుత్వం మద్దతు ప్రకటించింది.

# నూతన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు సన్మానం

**– సన్మానించిన ఎంఐఎం పార్టీ నాయకులు**



పెబ్బేరు, ఫిబ్రవరి 14(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని ఇటీవలే నూతనంగా ఎంపికైన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు అధ్యక్షులు బాలవర్ధన్, ప్రధాన కార్యదర్శి పరుశరాముడు, గౌరవ అధ్యక్షుడు రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, కార్యదర్శి స్వామి,సంయుక్త కార్యదర్శి ఈశ్వర్ యాదవ్, గౌరవ సలహాదారులు మందడి చిరంజీవి, బీసన్న, ప్రచార కార్యదర్శులు అతీఖ్ పాషా, రాజేష్, కమిటీ సభ్యులు నందీశ్వర్ లను ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి.అఫ్రోజ్ ఆధ్వర్యంలో బుధవారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి అఫ్రోజ్ మాట్లాడుతూ ప్రతిక్షణం సమాజ సేవలో ముందుండే జర్నలిస్టుల సేవలు మరువలేనివని సమాజంలో ప్రజల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారం దిశగా ముందుకు సాగుతుండే వ్యక్తులు జర్నలిస్టులని కొనియాడారు. అధ్యక్షుడు గొడుగు బాలవర్ధన్ మాట్లాడుతూ నూతన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అనునిత్యం ప్రజల ప్రక్షాన వార్తలు రాస్తూ ప్రజల మన్ననలు పొందుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జకీర్, జాయింట్ సెక్రెటరీ మస్తాన్, అమెర్, సమీర్, ఇర్ఫాన్, జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# భోగ సహదేవ్ కుమారుడి వివాహ వేడుకలు



**– వివేక్ & వేద దంపతులను ఆశీర్వదించిన ప్రముఖ వ్యాపారవేత్త**

**– కూనూరు సాయి కుమార్ గౌడ్**

భువనగిరి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 14(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలం, భోగారం గ్రామానికి చెందిన భోగ సహదేవ్ కుమారుడు వివేక్ & వేద ల వివాహం ఎల్లగిరి క్రాస్ రోడ్ కొయ్యలగూడెం లో జరిగిన వివాహ వేడుకలకు ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ హాజరై, నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భోగ నాగార్జున, గోశిక వెంకటేశ్వర్లు, భోగ గణేష్, కూనూరు నరేష్, భోగ సత్యనారాయణ, భోగ ఉపేంద్ర, పొట్లపల్లి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మిడిసిన మెట్ల కృష్ణయ్య కుటుంబానికి ఆర్థిక చేయూత

**జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ రూ.10,000/-**

**– కోశాధికారి జోగు అరవింద్ రెడ్డి**



గరిడేపల్లి, ఫిబ్రవరి 14(తీన్మార్ న్యూస్): పొనుగోడు గ్రామం వ్యక్తి గరిడేపల్లి మండలం ఎల్బీనగర్ వద్ద వారం రోజులు క్రితం యాక్సిడెంట్లు లో మృతి చెందగా నాయి బ్రాహ్మణ నిరుపేద కుటుంబం మిడిసినమెట్ల కృష్ణయ్య కుటుంబానికి జెపిఆర్ ఫౌండేషన్ రూ.10000/– రూపాయలు దశ దిన కర్మ ఖర్చులకు వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమానికి పొనుగోడు గ్రామ మాజీ ఉపసర్పంచ్ గంద్ర సైదిరెడ్డి, బాల్తు వెంకటేశ్వర్లు, చందా సైదిరెడ్డి, సుందరి శ్రీనివాస్, అనంత చంద్రయ్య, సద్దల ఆదిరెడ్డి, ఎసి రెడ్డి నాగిరెడ్డి, ఫకీర్, ఎస్కే జానీ గంద్ర సోమిరెడ్డి, కుర్రి వెంకన్న, నందిపాటి సామ్రాట్, మిడిసిన మెట్ల రాంబాబు, మల్లికంటి కార్తీక్ ,నేలపట్ల పిచ్చయ్య రవి, అశోక్, మిడిసిన మెట్ల శివ, రామకృష్ణ, ఎస్కే. రఫీ, నందిపాటి సైదులు, మరియు గ్రామ పెద్దలు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు నల్ల చట్టాలను రద్దు చెయ్యాలి

**– కార్మికుల జీవితాలతో బిజెపి చెలగాటం**

**– ఎన్నికలు రాగానే యాత్రలు గుర్తుకు వస్తాయా**

**– మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ**



సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి 14(తీన్మార్ న్యూస్): తంగళ్లపల్లి లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ మాట్లాడుతూ బిజెపి కి ఓటు వెయ్యాలని మరోసారి ప్రజలను మభ్య పెట్టడానికే బండి ప్రజా హిత యాత్ర మొదలుపెట్టిండని ఎద్దేవా చేస్తూ మండలానికి ఎన్ని నిదులిచ్చావో చెప్పి యాత్ర చేస్తే బాగుంటుందని వేములవాడ, కొండగట్టు ఆలయాలకు కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్ని నిధులు తెచ్చావో చెప్పాలని సిరిసిల్ల నియోజకవర్గానికి ఎన్ని నిధులు ఇచ్చావో చెప్పాలని

ఎన్నికల సమయంలో యాత్రలు తప్ప అభివృద్ధి, సంక్షేమం అంటే నీకు తెలుసా రాముడి పేరు మీద ఓట్లు అడగడం తప్ప బండి సంజయ్ కు అభివృద్ధి ఎలా చేయలో తెలియదని దేవుడి పేరు చెబుతూ రాజకీయాలు చేయడం తప్ప బండికి ఏం తెల్వదు అధికారం కోసం దేశ ప్రజలను నిండ ముంచుతున్న నరేంద్ర మోడీ నాయకత్వంలో మీరు పని చేస్తున్నారు. అభివృద్ధి చేయడం రాదు కానీ ప్రజలను రెచ్చగొట్టే మాటలు తెలుసు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప మిరు చేసింది ఇక్కడ ఏం లేదు పొన్నం ప్రభాకర్ ఇక్కడ ఎంపీగా ఉన్నప్పుడు ఈఎస్ఐ హాస్పిటల్, కేంద్రీయ విద్యకాయం మంజూరు చేయించారు. నల్ల చట్టాలు తెచ్చి రైతులను ఆగం జేస్తుంది మీరుకాదా లిక్కర్ స్కీమ్ లో ఇరుక్కున్న కవిత ను కాపాడడంలో మీ పార్టీ పాత్ర ఉంది నేరెళ్ల ఘటనలో చిత్ర హింసలకు గురైన బాధితులకు మీ కేంద్ర ప్రభుత్వం తరపున ఏటువంటి న్యాయం జరగలే ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జె టోనీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నెరల్లా నరసింగం గౌడ్, మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, రైతు సెల్ అధ్యక్షులు పొన్నాల పరుశురాం, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మునిగెల రాజు, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు గడ్డం మదుకర్, జిల్లా హ్యూమన్ రైట్ అధ్యక్షుడు భరత్ గౌడ్, మండల నాయకులు కటకం రాజశేఖర్, కొత్త రవి, జిల్లా ఫిషర్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, మండల నాయకులు కొల శంకర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా జంబవ మహాసేన



రామన్నపేట, ఫిబ్రవరి 14(తీన్మార్ న్యూస్): మండలంలోని నీర్నేంల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ గతవారం మరణించిన నోముల లింగమ్మ (85) కుటుంబానికి అండగా నిలబడి రూ.13200/– ఆర్థిక సహాయాన్ని జాంబవ మహాసేన కమిటీ సభ్యులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ

నిరుపేదలకు ఎల్లవేళలా అండగా నిలుస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జాంబవ మహాసేన కమిటీ సభ్యులు నోముల యాదగిరి, నోముల ప్రవీణ్, నోముల శంకరయ్య, సుదర్శన్, నోముల వంశీ, చిప్పలపల్లి రవి, నోముల లింగయ్య, నోముల నరసింహ, చిప్పలపల్లి లక్ష్మయ్య, నోముల ప్రతాప, నోముల శంకరయ్య, నోముల కృష్ణ, నోముల రాములు, నోముల పెద్ద రాములు, నోముల మురళి, తదితరులు పాల్గొన్నారు.

# రాజపేట నూతన ఎంపీడీవో గా కూతల నాగవేణి



రాజపేట, ఫిబ్రవరి 14(తీన్మార్ న్యూస్): రాజాపేట నూతన ఎంపీడీవో గా బుధవారం కూతల నాగవేణి బాధ్యతలు స్వీకరించారు. వికారాబాద్ జిల్లా నుండి బదిలీపై వచ్చిన ఆమె రాజపేట ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు.

# చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



పెబ్బేరు, ఫిబ్రవరి 14(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన అబ్దుల్ సత్తార్ కొన్ని రోజుల క్రితం గుండెకు సంబంధించిన అంజియోగ్రామ్ కు సంబంధించి హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆస్పత్రి వద్దకు వెళ్ళి బాధితుడిని స్వయంగా కలిశారు. ఆరోగ్య సమస్యలు అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. తక్షణమే ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందించాలని సంబంధిత హాస్పిటల్ యాజమాన్యానికి తెలిపారు. బాధితుడి కుమారుడు బాసిత్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట బాధితుడి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ నూతన కమిషనర్ గా తాజ్ మోహన్ రెడ్డి



జవహర్ నగర్, ఫిబ్రవరి 14(తీన్మార్ న్యూస్): మున్సిపల్ కార్పొరేషన్ కు నూతన కమిషనర్ గా తాజ్ మోహన్ రెడ్డి నియమితులయ్యారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్పొరేషన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని మెరుగైన సేవలు అందిస్తానని ఆయన తెలిపారు. నూతన కమిషనర్ గా ఎన్నికైన మోహన్ రెడ్డి కి ఆర్వో ప్రభాకర్ యాదవ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మున్సిపల్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ లోని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటారో లేదో ప్రభుత్వ భూములను కాపాడుతారు లేదో వేచి చూడాలి.

# ఫస్ట్ ఫ్లోర్ లో బ్యాంక్,అవస్థలు పడుతున్న వృద్ధులు, వికలాంగులు

ముత్తారం: ముత్తారం మండల కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంక్‌ను ఓ ప్రైవేట్ భవనంలోని మొదటి అంతస్థులో ఏర్పాటు చేసి సేవలు అందిస్తుండగా, అది వృద్ధులు, వికలాంగులను అవస్థలకు గురిచేస్తుంది. పెన్షన్ డబ్బుల కోసం ప్రతి నెల బ్యాంక్‌కు వెళ్లాలంటే వృద్ధులు, వికలాంగులకు శాపంగా మారింది. వయసు పైబడటం, కళ్లు సరిగ్గా కనిపించపోవడం, మెట్లు ఎక్కాలంటే వారికి ప్రతి సారి నరకం కనిపిస్తుంది. ఇదే క్రమంలో మంగళవారం ఓ మహిళా రైతు, వృద్ధురాలు రైతు బంధు డబ్బుల కోసం మొదటి అంతస్థులోని ఎస్‌బిఐ బ్యాంక్‌కు వెళ్లేందుకు నానా తంటాలు పడిరది. అసలే వృద్ధురాలు కావడం, అందులో ఆమె కాలికి ఉన్న గాయం కారణంగా ఒక్కొ మెట్టు ఎక్కేందుకు ఎంతో నరకయాతను గురైంది. బ్యాంక్ యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి వృద్ధులు, వికలాంగులను దృష్టిలో పెట్టుకొని మొదటి అంతస్థులో కాకుండా కింద ఉండే విధంగా బ్యాంక్ ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

# టేక్మాల్ ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ






టేక్మాల్, ఫిబ్రవరి 14(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని షాహెదల్లా దర్గా 196 హజ్రత్ ఉరుసు ఉత్సవాలలో బుధవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు. మంత్రి రాకతో జన సంచారం ఏకువైనది. చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మంత్రికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో కుల మతాలకతీతంగా ఉరుసు ఉత్సవాలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. అనంతరం దర్గా పీఠాధిపతి తో మాట్లాడుతూ దర్గా ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు మజార్, నాయకులు మల్లారెడ్డి, సత్యనారాయణ,రాజేష్ గౌడ్, పాపయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, మోహన్ రెడ్డి, రాజు, సాగర్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తరుణ్ గౌడ్ - వైష్ణవి ల వివాహా వేడుకలు

### – నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు





రాజాపేట, ఫిబ్రవరి 14(తీన్మార్ న్యూస్): భారాస సీనియర్ నాయకులు రాష్ట్ర గౌడ సంఘం నాయకులు, వివంత డెవలపర్స్ అధినేత పాండవుల వాణి– భాను ప్రకాష్ గౌడ్ కుమారుడు పాండవుల తరుణ్ గౌడ్– వైష్ణవి ల వివాహా వేడుకలు సోమవారం రాయగిరిలోని సోమ రాధాకృష్ణ ఏసీ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి. వివాహా వేడుకల్లో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, విఖ్యాత్ డెవలపర్స్ అధినేత శ్రీధర్ రెడ్డి, నాయకులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల బాలలక్ష్మి, గుంటి మధుసూదన్ రెడ్డి, బూర్గు నర్సిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, కోలా వెంకటేష్, సీనియర్ నాయకులు పాండవుల రాములు గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, జల్లా బిక్షపతి గౌడ్, ఎడ్ల బాలలక్ష్మి, జాల సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, సట్టు తిరుమలేష్, ప్రమోద్ సింగ్, గ్రామ మాజీ సర్పంచ్ మమతా బాలస్వామి, ఉప సర్పంచ్ బూత్కూర్ నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ బూరు రమేష్, గౌడ సంఘం నాయకులు బూరుగు శీను,పాకాల క్రిస్టోఫర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్, వల్లూరి శివరాములు, ఎర్రగుంట అనిల్, టీజేయు జర్నలిస్ట్ యూనియన్ ప్రెసిడెంట్ ఎండి. యూసఫ్, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో సామూహిక అక్షరాభ్యాసం







భువనగిరి టౌన్, ఫిబ్రవరి 14(తీన్మార్ న్యూస్): భువనగిరి పట్టణంలో భువనగిరి కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బుధవారం రోజున వసంత పంచమి సందర్భం గా సామూహిక అక్షరాభ్యాసం మరియు ప్రీ ప్రైమరీ విద్యార్థులకి స్మార్ట్ క్లాస్ రూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రిన్సిపాల్ రఘు అఖిల మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించడమే పాఠశాల ధ్యేయం గా పేర్కొన్నారు. రాబోయే విద్యాసంవత్సరం లో మరిన్ని సరికొత్త ప్రమాణాలతో పాఠశాలను అభివృద్ధి చేస్తాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థికి రక్తపు"విరోచనాలు..!ఆసుపత్రికి తరలించే లోపే మృతి..!

విద్యార్థికి రక్తం విరో చనాలు..!
శోకసంద్రంలోవిద్యా ర్థి బంధువులు..! రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని చటాన్ పల్లిశివారులో ఉన్న బీసీ వెల్ఫేర్ వసతి గృహంలో ఐదవ తరగతి చదువుతున్న దివ్యకాంత్ అనే విద్యార్థి హాస్టల్లో రక్తపు విరోచనలతో బాధా పడుతూ షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపు మృతి చెందారు ఘటనపై కేసు నమోదు చేసు కున్న పోలీసులు కేసు నమోదు చేసుకోనీ దర్యాప్తు చేస్తున్నారు.

# దేవాలయాల ఆవరణలు పరిశుభ్రంగా ఉంచాలి



భూదాన్‌పోచంపల్లి, : అయోధ్య రా మమందిరంలో ప్రాణ ప్రతిష్ఠ పురస్క రించుకుని ఈ నెల 22న జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించాలని, ఆలయ ఆవరణలు పరిశుభ్రంగా ఉండేట్లు చూడాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ కోరారు. భూదాన్‌పోచంపల్లిలో పార్టీ మండల అధ్యక్షుడు మేకల చొ క్కారెడ్డి అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, మాజీ సర్పంచు నోముల గణేష్, నాయకులు ఎర్ర లక్ష్మణ్, వంతంగి వినయ్‌కుమార్, రచ్చ సత్యనారాయణ, గంజి బస్వలింగం, గోదాసు లింగస్వామి, కానుగు పాండు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. అయోధ్యలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 22న పట్టణంలోని మహమ్మాయి దేవాలయంలో ఆంజనేయ స్వామికి అభిషేక పూజలు నిర్వహించనున్నట్లు దేవాలయ ప్రధాన అర్చకులు మహంకాళి శ్రీనివాసశర్మ, ఆలయ చైర్మన్ చేపూరి రామ్మోహనచారి తెలిపారు.

# హెచ్ఐవీపై అవగాహన అవసరం

మంచిర్యాల:హెచ్ఐవీ (ఎయిడ్స్), సుఖ వ్యాధుల నియంత్రణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ జీ.సీ.సుబ్బారాయుడు అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి కూరగాయల మారెట్, బస్టాండ్ వద్ద జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శనను జెండా ఊపి ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ సుఖ వ్యాధులున్న వారికి హెచ్ఐవీ వ్యాధి సోకే అవకాశం ఎకువగా ఉంటుందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ దవాఖానలు, పీహెచ్‌సీల్లో ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని, వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో వెంకటేశ్వర్లు, జిల్లా సూపర్ వైజర్ వీ.అనిల్‌కుమార్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



# 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె జయప్రదం చేయండి

### – హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్, చైర్మన్ లకు సమ్మె నోటీస్
### – మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్



హుస్నాబాద్ రూరల్ : కేంద్రం ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల16 న చేపడుతున్న సమ్మె ను జయప్రదం చేయాలనిమున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, చైర్మన్ ఆకుల రజిత లకు కార్మికులు సమ్మె నోటీస్ ఇచ్చారు. సందర్భంగా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవి కుమార్ మాట్లాడుతూ
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ కార్మిక సంఘాలు, వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్లు, సంయుక్త కిసాన్ మోర్చా (రైతు–వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదిక) ఈ నెల 16న అఖిల భారత స్థాయిలో కార్మికుల సమ్మెతో పాటు గ్రామీణ భారత్ బంద్ పాటించాలని నిర్ణయించారన్నారు. తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉద్యోగ, సంఘాలకు అనుబంధ యూనియన్ గా ఉన్న మేము తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) స్థానిక సంస్థల్లో భాగమైన మున్సిపాల్టీలు, కార్పొరేషన్ల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి మున్సిపల్ సిబ్బందినందరిని పర్మినెంట్ చేయాలని, పారిశుధ్య పనుల ప్రైవేటీకరణ నిలిపివేయాలని అన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000/–లు ఇవ్వాలని కోరుతూ ఈ జాతీయ సమ్మెలోభాగస్వాములమౌతున్నామని అన్నారు .ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఎన్ఎంఆర్, ఫిక్స్–పే కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల నుండే ప్రతినెలా వేతనాలు చెల్లించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్నట్లుగానే తెలంగాణలో కూడా రూ.24,500/–ల వేతనం చెల్లించాలన్నారు. 11వ పిఆర్సి కమిషన్ చైర్మన్ సిఫారసు చేసిన వేతనాలను జీఓ నెం.60 ప్రకారం రూ.19,000/–లు, రూ.22,900/–లు, రూ.31,040/– లను కేటగిరీల వారీగా వేతనాలు చెల్లించాలన్నారు. జి.హెచ్.ఎం.సిలో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం రూ.24,000/లు ఇవ్వాలన్నారు.పారిశుద్ధ్య సేవల్లో ప్రైవేటీకరణ చర్యలను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. రాంకీ తదితర ప్రైవేట్ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలన్నారు. కొత్తగా నియమించుకున్న కార్మికులను పాత కార్మికులతో సమానంగా వేతనాలు చెల్లించాలన్నారు. ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు రూ.25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలన్నారు. దహన సంస్కారాలకు రూ.30,000/–లు ఇవ్వాలని, ఆదివారాలు, పండుగ సెలవులు, 8 గంటల పని దినాన్ని అమలు చేయాలన్నారు. వాటర్ వర్క్స్ కార్మికులకు కూడా వర్తింపజేయాలని పేర్కొన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ మొదటి ప్రాధాన్యతనిచ్చి డబుల్ బెడ్రూం, ఇండ్లు, ఇళ్ళ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సారయ్య, నాయకులు ప్రభాకర్ లతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేజీబీవీ కాంట్రాక్టు ఉద్యోగులకు టైంస్కేల్

### సాధ్యాసాధ్యాలు పరిశీలించనున్న విద్యాశాఖ

హైదరాబాద్: రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల (కేజీబీవీ)ల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం టైంస్కేల్‌ను వర్తింపచేయాలని ప్రభుత్వం సమాలోచన చేస్తున్నట్టు తెలిసింది. వారిని రెగ్యులరైజ్ చేయడం లేదంటే మినిమం టైంస్కేల్‌ను వర్తింపజేసే అంశాల పట్ల సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. నిబంధనల ప్రకారం ఎలాంటి చర్యలు తీసుకుంటే బాగుంటుందో చూడాలని కోరింది. అయితే కేజీబీవీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలనీ, మినిమం టైంస్కేల్ వర్తింపచేయాలంటూ గతేడాది డిసెంబర్ తొమ్మిదిన తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం (టీఎస్‌జీహెచ్‌ఎంఏ) రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో 495 కేజీబీవీలున్నాయి. 245 కేజీబీవీల్లో ఇంటర్ వరకు, మిగిలిన 230లో పదో తరగతి వరకు విద్యార్థినిలు చదువుతున్నారు.
2014లో కేవలం 391 కేజీబీవీలుండేవి. 2017–18లో కొత్తగా 84 కేజీబీవీలను ప్రభుత్వం మంజూరుచేసింది. దీంతో రాష్ట్రంలో వాటి సంఖ్య 475కి చేరింది. ఇటీవల మరో 20 కేజీబీవీలను ప్రభుత్వం మంజూరు చేయడంతో వాటి సంఖ్య 495కు చేరింది. వాటిలో సుమారు 1.50 లక్షల మంది విద్యార్థినిలు విద్యనభ్యసిస్తున్నారు. కేజీబీవీల్లో స్పెషల్ ఆఫీసర్లు (ఎస్‌వో), పీజీసీఆర్టీ, సీఆర్టీలు, పీఈటీలు, ఏఎన్‌ఎం, అకౌంటెంట్లు పనిచేస్తున్నారు. ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్లకు రూ.32,500, పీజీసీఆర్టీలకు రూ.29,900, సీఆర్టీలకు రూ.26,000, పీఈటీలకు రూ.15,600, అకౌంటెంట్లకు రూ.14,300, ఏఎన్‌ఎంలకు రూ.14,300 వేతనం ఇస్తున్నారు. వారికి మినిమం టైంస్కేల్‌ను వర్తింపచేస్తే వేతనాలు పెరుగు తాయి. సమాన పనికి సమాన వేతనమివ్వాలనీ, ఎస్‌వోను ప్రిన్సిపాల్‌గా, పీజీసీఆర్టీలను జేఎల్స్‌గా, సీఆర్టీలను స్కూల్ అసిస్టెంట్లుగా, పీఈటీలను పీడీలుగా గుర్తించి ఆ పోస్టుకు ఇస్తున్న బేసిక్‌పేను మినిమం టైంస్కేల్‌గా చెల్లించాలని పలు ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్న విషయం తెలిసిందే. దీన్ని పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సిందే.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ ఫాలో కావాలి

### నిబంధనలు పాటించకపోవడంతో ప్రమాదాలు : హైదరాబాద్ సీపీ కె.శ్రీనివాస్ రెడ్డి



సిటీబ్యూరో: హైదరాబాద్ చరిత్రాత్మక నగరం.. నాలుగువందల ఏండ్ల చరిత్ర ఉన్న మహానగరంలో లక్షలాది వాహనాలు రోడ్లపైకి వస్తుంటాయి.. ట్రాఫిక్ నియంత్రణలో ఉండాలంటే వాహన దారులందరూ సహకరించాలి.. అప్పుడే అది సాధ్యమవుతుందని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతామాసోత్సవాల్లో భాగంగా మంగళవారం హైదరాబాద్ గుడిమల్కాపుర్‌లోని కింగ్ ప్యాలెస్‌లో ఆటో డ్రైవర్లు, వాకర్స్‌కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు జె.సిద్ధు(డీజే టిల్లు), నగర సీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. అందరికీ ఎమర్జెన్సీ ఉంటుందని, అందరూ తొందరగా వెళ్లాలనుకుంటే వీలు కాదని, ముందుగా బయల్దేరిన వారే గమ్యస్థానానికి సురక్షితంగా చేరుకుంటారని తెలిపారు. చాలామంది అడ్డదిడ్డంగా వాహనాలు నడిపిస్తున్నారని, అందులో అధిక సంఖ్యలో యువత ఉంటోందన్నారు. ప్రమాదాలు జరిగిన సమయంలో అమాయకులు ప్రాణం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే ట్రాఫిక్ నిబంధనలపై పిల్లలకు అవగాహన కల్పించాలని సూచించారు. నగరంలో ట్రాఫిక్ కంట్రోల్ చెయ్యాల్సిన బాధ్యత సిటీ పోలీసులపై ఉందని, దానికి మీ వంతు సహాయ సహకారాలుంటేనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వాహనాలు నడిపితేనే ట్రాఫిక్ కంట్రోల్‌లో ఉంటుందన్నారు. అదనపు సీపీ (ట్రాఫిక్) విశ్వప్రసాద్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. నో పార్కింగ్, రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల అధిక సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రహదారి భద్రతా నియమాలు పాటించని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ రోజు నేను జీవించి ఉన్నానంటే ఆ హెల్మెటే కారణం: డీజే టిల్లూ ఈ రోజు తాను జీవించి ఉన్నానంటే ఆ హెల్మెటే కారణమని సినీ నటుడు సిద్ధూ (డీజే టిల్లూ) తెలిపారు. "నేను ఇంజినీరింగ్ చదువుకునే రోజుల్లో పరీక్ష రాసి కీసరగుట్ట నుంచి ఈసీఐఎల్‌కు బైక్‌పై వస్తున్నాం.. నాతోపాటు మా కాలేజీ వాళ్లూ వస్తున్నారు. అయితే వెనుక నుంచి స్పీడ్‌గా వచ్చి నా బైక్‌ను ఓవర్‌టేక్ చేసే సమయంలో మా రెండు వాహనాల హ్యాండిల్స్ తగలడంతో మేము పడిపోయాం.ఆ సమయంలో నా హెల్మెట్ కొంచెం విరిగిపోయింది, కానీ అదే నన్ను కాపాడింది. కొంచెం పగిలిన ఆ హెల్మెట్‌ను చూస్తే భయం వేసింది. ఆ హెల్మెటే నా తలలా ఊహించుకున్నాను. మరోసారి రాజమండ్రి నుంచి ముగ్గురం కలిసి 120స్పీడ్‌లో కారులో వస్తుండగా ఎదురుగా బైక్ రావడంతో దాన్ని తప్పించబోయి బ్రేక్ కొట్టడంతో కారు బోల్తాకొట్టింది. కానీ మేము సీటు బెల్టు పెట్టుకోవడంతో చిన్న గీత పడకుండా బయటపడ్డాం. ప్రభుత్వం ట్రాఫిక్ రూల్స్ పెట్టేది మన కోసమే.. మన సేఫ్టీతోపాటు అవతలి వారి రక్షణ కూడా అని గుర్తుంచుకోవాలి' అని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర ట్రాఫిక్–1 డీసీపీ ఎల్.సుబ్బారాయుడు, ట్రాఫిక్–2 డీసీపీ ఎన్.అశోక్‌కుమార్, సికింద్రాబాద్‌లోని రోటరీక్లబ్ గవర్నర్ డాక్టర్ బి.శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో దేశంలోకి రష్యా క్రూడాయిల్!

బెంగళూరు: రష్యా నుంచి మన దేశానికి క్రూడాయిల్ దిగుమతులు అంతకంతకూ పెరుగుతున్నాయి. తక్కువ ధరకే లభిస్తుండడంతో భారత్ భారీ స్థాయిలో ముడి చమురును కొనుగోలు చేస్తోంది. కొన్ని నెలలుగా ఈ పరిస్థితి కొనసాగుతుండగా.. జనవరి నెలలో ఎప్పుడూ లేని స్థాయికి చేరింది. ఒకప్పుడు ఒక శాతం కూడా లేని దిగుమతులు ఇప్పుడు ఏకంగా 28శాతానికి చేరినట్లు ఎనర్జీ కార్గో ట్రాకకర్ వొర్టెక్సా వెల్లడించింది. ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు ముందు రష్యా నుంచి మన క్రూడాయిల్ దిగుమతులు కేవలం 0.2 శాతం మాత్రమే. ఉక్రెయిన్‌పై దాడి తర్వాత పశ్చిమ దేశాలు ఆ దేశంపై ఆంక్షలు విధించాయి. దీంతో ఆదాయం కోసం ముడి చమురును డిస్కౌంట్ ధరకే ఆ దేశం అందిస్తోంది. దీంతో చైనా, భారత్ ఆ దేశం నుంచి తక్కువ ధరకే క్రూడాయిల్‌ను దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే జనవరిలో రష్యా ముడి చమురు వాటా 28 శాతానికి చేరింది. డిసెంబర్‌లో ఈ వాటా 26 శాతంగా ఉంది. రష్యా తర్వాత ఇరాక్ (20 శాతం), సౌదీ అరేబియా (17 శాతం), అమెరికా (9 శాతం), యూఏఈ (8 శాతం) అత్యధికంగా మన దేశానికి క్రూడాయిల్‌ను ఎగుమతి చేస్తున్నాయి.

# స్పందనపై అలసత్వం వద్దు

## మహిళల జీవనోపాధుల మెరుగుకు కృషి



అనంతపురం: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంకల్పానికి అనుగుణంగా మహిళల జీవనోపాధుల మెరుగుకు కృషి చేయాలని మెప్మా అధికారులు, సిబ్బందిని మెప్మా మిషన్ డైరెక్టర్ (ఎండీ) విజయలక్ష్మి ఆదేశించారు. ఏడీసీసీ బ్యాంకు సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లా మెప్మా అధికారులు, సీఓలు, ఆర్‌పీలతో ఆమె సమావేశమై మాట్లాడారు. తొలుత వైఎస్సార్ ఆసరాపై సమీక్షించారు. ఉమ్మడి జిల్లాలో 11,773 సంఘాలకు నాలుగు విడతల్లో రూ.354.27 కోట్లు జమ అవుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం నాలుగో విడతకు సంబంధించి అనంతపురం జిల్లాలోని 7,137 సంఘాల సభ్యులకు రూ.53.16 కోట్లు, శ్రీసత్యసాయి జిల్లాలోని 4,726 సంఘాలకు రూ.35.34 కోట్లు జమ అవుతున్నట్లు తెలిపారు. మహిళలు మరింత ఆర్థిక ప్రగతి సాధించేందుకు ఈ–మార్ట్‌లు, పట్టణ ప్రగతి యూనిట్లు, జగనన్న అర్బన్ మార్కెట్లు, జగనన్న మహిళా మార్ట్‌లు, ఆహా క్యాంటీన్ల ఏర్పాటుపై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు.

## పోలింగ్ బూత్‌ల్లో మౌలిక వసతులు తప్పనిసరి



కూడేరు: పోలింగ్ బూత్‌ల్లో మౌలిక వసతులు తప్పనిసరిగా ఉండాలని సంబంధిత అధికారులను జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. కూడేరు మండలం గొటుకూరు, కమ్మూరు, మరుట్ల, ,జలిపల్లి, ఉదిరిపికొండ, కొర్రకోడు, ముద్దలాపురం, అరవకూరు, కొర్రకోడు డ్యాం, శివరాం పేట, కూడేరు గ్రామాల్లోని ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న పోలింగ్ బూత్‌ను ఆయన పరిశీలించారు. గదుల్లో వెలుతురు, విద్యుత్ సౌకర్యంతో పాటు తాగునీటి సౌలభ్యంపై ఆరా తీశారు. మౌలిక వసతుల్లేని బూత్‌లను గుర్తించి వెంటనే ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విశ్వనాథ్, వీఆర్వోలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధికి కృషి

### - నూతన డీఆర్ఎం వినీత్‌సింగ్



గుంతకల్లు: ఉద్యోగులందరినీ కలుపుకుని గుంతకల్లు రైల్వే డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని డీఆర్ఎంగా బాధ్యతలు చేపట్టిన వినీత్‌సింగ్ పేర్కొన్నారు. డీఆర్ఎం మనీష్ అగర్వాల్‌ను సెంట్రల్ రైల్వేలోని నాగపూర్‌కు బదిలీ చేయగా, ఆయన స్థానంలో భువనేశ్వర్ జోన్‌లోని సంబల్‌పూర్ డీఆర్ఎంగా పనిచేస్తున్న వినీత్ సింగ్‌ను నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మనీష్ అగర్వాల్ నుంచి గుంతకల్లు డీఆర్ఎంగా ఆయన బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం డివిజనల్ స్థాయి అధికారులతో సమావేశమయ్యారు. డివిజన్ స్థితిగతులు, చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఏడీఆర్ఎంలు సూర్యనారాయణ. సుధాకర్, సీనియర్ డీసీఎం మనోజ్, సీనియర్ డీపీఓ జయశంకర్ చౌహాన్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## పొలాలకు రాచబాట

రాయదుర్గం: వ్యవసాయ రంగంలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రైతుల అవసరాల దృష్ట్యా పొలాలకు వెళ్లే దారుల అభివృద్ధికి చర్యలు చేపట్టారు. టీడీపీ హయాంలో 'నీరు–చెట్టు' పథకం ద్వారా ఉపాధి నిధులను అడ్డగోలుగా దోచేస్తే.. సీఎం జగన్ మాత్రం కూలీలు, రైతుల సంక్షేమానికి ప్రతి పైసా వినియోగిస్తూ ముందుకు పోతున్నారు. కొన్నేళ్ల కిందటే రోడ్లు అధ్వాన స్థితికి చేరుకున్నాయి. గత ప్రభుత్వం మరమ్మతులు చేపట్టకపోవడంతో రైతులు పొలాలకు వెళ్లాలన్నా, వ్యవసాయ పరికరాలు తీసుకెళ్లాలన్నా తీవ్ర ఇబ్బందులు పడుతూ వచ్చారు. ఈ కష్టాల నుంచి గట్టెక్కించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాలు ఉన్నాయి. 2021–22 నుంచి 2022–23 బడ్జెట్‌లో 1,481 మట్టి రోడ్లు అభివృద్ధి చేసేందుకు రూ.68.35 కోట్ల నిధులు కేటాయించారు. వీటిలో ఇప్పటికే 52 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన చోట చురుగ్గా సాగుతున్నాయి.



చిత్తూరు: వైఎస్సార్ ఆసరా పథకం అక్కచెల్లెమ్మలకు ఆర్థిక భరోసాను ఇవ్వడమే కా కుండా గుండెనిండా ఆనందాన్ని నింపింది. ఇ చ్చిన మాటకు కట్టుబడి డ్వాక్రా రుణాల మొత్తాలను పూర్తి స్థాయిలో ప్రభుత్వం జమ చేయనుంది. 2019 ఎన్నికల సమయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రకటించిన హామీ మేరకు రుణాల మొత్తాలను దశల వారీగా ప్రభుత్వం చె ల్లిస్తోంది. ఇప్పటికే మూడు విడతల్లో 75 శాతం నిధులను జమ చేయగా, మిగిలిన నిధులను కూ డా అక్కచెల్లెమ్మల ఖాతాలకు జ మ కానుంది. దీంతో డ్వాక్రా రుణాల మొత్తాలు పూర్తి స్థాయిలో మహిళల చేతికందుతుంది. మంగళవారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా వర్చువల్ విధానంతో రుణాల మాఫీ మొత్తాలు అక్కచెల్లెమ్మల ఖాతాలకు జమ చేయనున్నారు. జిల్లాలోని డ్వాక్రా మహిళలకు 2019 ఎన్నికల సమయానికి పెండింగ్‌లో ఉండిన రుణాలు మాఫీ చేస్తామని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలో హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం 2019 ఏప్రిల్ 11వ తేదీకి జిల్లా వ్యాప్తంగా 33.655 సంఘాలకు చెందిన 3,10,635 మంది మహిళా సభ్యుల బ్యాంకు రుణాలు రూ.1,298.13 కోట్లను మాఫీ చేస్తా మని ప్రకటించారు. దీంతో అధికారంలోకి వచ్చి న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దశల వారీగా ప్రతి



ఏటా వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా డ్వాక్రా మహిళలకు రుణాల మొత్తాలను చెల్లిస్తోంది. ఇప్పటి వరకు మూడు విడతల్లో రూ. 973.78 కోట్లను అక్కచెల్లెమ్మల ఖాతాలకు జమ చేసింది. మిగిలిన రూ. 324.35 కోట్లను నాలుగో విడతగా జిల్లాలోని మొత్తం 33,655 సంఘాలకు చెందిన 3,10,155 మందికి మాఫీ మొత్తాలను ప్రభుత్వం చెల్లించేందుకు చర్యలు తీసుకుంది. ఈ ప్రక్రియతో ఎన్నికల సమయంలో పెండింగ్‌లో ఉండిన రుణాల మొత్తాలు అక్కచెల్లెమ్మల చేతికందినట్లవుతుంది.

## రహదారి గుంతలు.. పోయాయి ప్రాణాలు

గుత్తి,:గుత్తి పట్టణంలోని గుత్తి – పత్తికొండ రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టరు డ్రైవర్ నాగేంద్ర (35) దుర్మరణం చెందారు. కర్ణాటకలోని హగరి మండలం చీలకుర్తికి చెందిన ఆయన గుత్తి మండలం బాచుపల్లికి చెందిన నీటి ట్రాక్టరు ట్యాంకర్‌కు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గుత్తి నుంచి గుత్తి ఆర్.ఎస్.కు వస్తుండగా రోడ్డులో ఉన్న గోతిలో ట్యాంకర్ అదుపు తప్పింది. ట్యాంకర్ కుదుపులకు అతడు కిందపడి తీవ్రంగా గాయపడటంతో స్థానికులు గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గుత్తి – పత్తికొండ మార్గం గుంతలు పడి వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం నిర్వహణ పనులు కూడా





చేపట్టడం లేదు. ఫలితంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా అధికారులు, ప్రజాప్రనిధులు స్పందించకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పత్తి రైతుల బాధలు ప్రభుత్వానికి పట్టవా?



పెద్దవడుగూరు, గుత్తి, న్యూస్‌టుడే : సీఎం వె.ట్కఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రైతులను నట్టేట ముంచి అప్పులపాలు చేశారని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. అన్నదాతలు రెండు దఫాలు రోడ్డెక్కి గోడువెళ్లబోసుకున్నా చీమకుట్టినంత కూడా సీఎంలో స్పందన లేదని దుయ్యబట్టారు. పెద్దవడుగూరు మండలంలోని జాతీయ రహదారిపై కాశేపల్లి టోల్‌ప్లాజా వద్ద జేసీ ప్రభాకర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలసి పత్తిపంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి రైతులకు సీసీఐ ద్వారా గిట్టుబాటు ధరలు కల్పిస్తామని చెప్పిన సీఎం ఆ మేరకు ధరలు కల్పించకుండా రైతులను నడ్డివిరిచారని విమర్శించారు. రెండేళ్లుగా పత్తిని ఇళ్లలో నిల్వ ఉంచుకుని, ధరల కోసం వేచిచూస్తున్న రైతుల గోడు వినిపించుకోకుండా జగన్ కఠిన వైఖరి అవలంభిస్తున్నారని మండిపడ్డారు. మూడేళ్లుగా సరైన ధరలు లేక పీకల్లోతు కష్టాల్లో రైతులు మునిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన పత్తి ధర క్వింటా రూ.7,120 కొనుగోలు చేస్తామని ప్రభుత్వం తెలిపిందన్నారు. నాణ్యతా ప్రమాణాలు పరిగణలోకి తీసుకోకుండా.. రైతుల వద్ద ఉన్న పత్తినంతా.. ఆ మొత్తానికి కొనుగోలు చేయాలని డిమాండు చేశారు. ఈ సందర్భంలో సీఎం డౌన్‌డౌన్ అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముందుగా గుత్తిలోని మార్కెట్ యార్డు కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి, తర్వాత టోల్‌గేట్ వద్దకు వచ్చి అటు ఇటు వాహనాలను నిలిపివేసి రోడ్డుపై బైఠాయించారు. ధర్నాతో అటుఇటు వాహనాలు సుమారు నాలుగుకిలో మీటర్ల మేరకు స్తంభించిపోయాయి. అనంతపురం వైపు వాహనంలో వెళ్తున్న వైకాపా నాయకుడు పోతుల సురేశ్ దారి ఇవ్వాలని అడగ్గా.. కొంతసేపు ఆగాలని కోరినప్పటికీ ఆయన విన్పించుకోలేదు. అలానే వాహనం వెళ్లాలని ప్రయత్నించగా.. నాయకులు, కార్యకర్తలు అడ్డుకుని ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెద్దవడుగూరు ఎస్ఐ శ్రీనివాసులు పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకుని జేసీకి నచ్చజెప్పి ఉన్నతాధికారులతో చర్చించేలా చర్చలు జరపడంతో ధర్నాను విరమింపజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కేశవరెడ్డి, దివాకరరెడ్డి, ఎ.కేశవరెడ్డి, బాలిరెడ్డి, గంగరాజు, ప్రసాద్‌యాదవ్, చిరంజీవులు, కమలమ్మ, వెంకటరమణ, మాజీ ఎంపీపీ రంగయ్య, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## గోడు చెప్పుకోవాలని వెళితే.. అరెస్టులా?:సీపీఐ



ఉరవకొండ: రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కేశవరెడ్డి, సహాయ కార్యదర్శి కురుగుంట మనోహర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు ఉరవకొండ జాతీయ రహదారిలోని మూడు రోడ్ల కూడలిలో సీఎం కాన్వాయ్‌ని అడ్డగించే ప్రయత్నం చేశారు. హెలిప్యాడ్ నుంచి బహిరంగ సభకు సీఎం జగన్ కాన్వాయ్ బయలుదేరిందని తెలియగానే వారు అక్కడి రహదారిపై బైఠాయించారు. దీనిని గుర్తించి భద్రతా సిబ్బంది వారిని బలవంతంగా అరెస్టు చేసి తరలించారు. వేకువ జామున నుంచే నియోజకవర్గ వ్యాప్తంగా తెదేపా నాయకులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేశారు. వారిని ప్రత్యేక బస్సుల్లో వజ్రకరూరు, ఇతర పోలీస్‌స్టేషన్ల తరలించారు. నాయకుల ఇళ్లకు పోలీసులు వెళ్లి నిద్రిస్తున్న వారిని స్టేషన్‌కు తరలించారు. వారితో పాటుగా ప్రజా సంఘాలు, యూటీఎఫ్, సీపీఐ నాయకులను పోలీసులు అరెస్టు చేసి ఆయా పోలీస్‌స్టేషన్లకు తరలించారు. సీఎం వెళ్లిన తరువాత వారిని సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో తెదేపా నాయకులు విజయభాస్కర్, మోపిడి గోవిందు, యర్రగుంట్ల వెంకటేశ్, ప్యారం కేశవ్, పాలగోవిందు, నర్రా కేశన్న, రాజేష్, రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ తదితరులు ఉన్నారు. ఎమ్మెల్యేలు తమను పట్టించుకోవడం లేదని, వారి దృష్టికి తామేమైనా సమస్యలు తీసుకుపోయినా వాటిని పరిష్కరించే దిశగా పెద్దగా చొరవ చూపడం లేదని జిల్లాలోని ఆయా నియోజకవర్గాలకు చెందిన వైకాపా ముఖ్య కార్యకర్తలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయారు. బహిరంగ సభ ముగిసిన తరవాత సీఎం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. ఎల్–1, ఎల్–2 పాసులు పొంది అక్కడ వేచి ఉన్న కార్యకర్తలతో ఆయన రెండు గంటల పాటు గడిపారు. కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులు సీఎంకు పుష్పగుచ్ఛాలు అందించి వారి నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలపై ఫిర్యాదుల చేసినట్లు సమాచారం. కొందరి ఎమ్మెల్యేల అలసత్వ ధోరణిపై నాయకులు రాతపూర్వక ఫిర్యాదులు అందించినట్లు తెలిసింది.

## నీరివ్వని పథకాలు.. విద్యార్థుల అవస్థలు

సూళ్లూరుపేట, :ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సురక్షిత తాగునీరు అందించాలన్న లక్ష్యంతో నాడు–నేడు కింద 2020లో ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలకు నీటిశుద్ధి యంత్రాలను అందించారు. అవి నేడు పలు పాఠశాలల్లో వినియోగం లేవు. చిన్న మరమ్మతులతో మూలకు చేరాయి. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు లేక ఇళ్ల నుంచి తీసుకెళ్తున్నారు. సూళ్లూరుపేట మండలంలోని ఇలుపూరు, దామానెల్లూరు, గొల్లలములుపు పాఠశాలల్లో పరిశీలించగా మూడు చోట్ల శుద్ధి నీటి యంత్రాలు పనిచేయడం లేదు. లీకేజీల కారణంగా వినియోగించడం మానేశారు. దామానెల్లూరులో మోటారు మరమ్మతులకు గురికావడంతో నీరు రాక నీటి శుద్ధి యంత్రం పనిచేయడం లేదు. ఇవి పనిచేయడం లేదని సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నీటి శుద్ధి యంత్రాలు పర్యవేక్షించే వారికి తెలిపారు. వారు కాలయాపన చేస్తుండటంతో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు.



## అరటి తోట దగ్ధం



ఆత్మకూరు: ఆరుగాలం కష్టపడి సాగు చేసిన అరటి పంట చేతికి వచ్చే సమయంలో అగ్నికి ఆహుతైంది. దాదాపు రూ.12 లక్షల నష్టం వాటిల్లడంతో రైతు ఆవేదన వర్ణనాతీతంగా మారింది.వివరాలు.. ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామానికి చెందిన ఎంపీటీసీ పోతులయ్య తన 6 ఎకరాల్లో అరటి పంట సాగు చేశాడు. 10 రోజుల్లో పంట కోత కోయాల్సి ఉంది. శనివారం ఉదయం పొలంలో మంటలు గుర్తించిన గొర్రెల కాపర్లు వెంటనే పోతులయ్యకు ఫోన్ చేశారు. ఆయన పలువురు గ్రామస్తులతో కలసి పొలానికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అదుపు కాకపోవడంతో ఫైర్ ఇంజిన్‌కు సమాచారమిచ్చారు. వారు వచ్చి మంటలు ఆర్పే లోపే పంట మొత్తం దగ్ధమైంది. 40 డ్రిప్ కట్టలు, 150 స్ప్రింక్లర్ పైపులు, 40 పీవీసీ పైపులు, సర్వీస్ వైర్ కూడా కాలిపోయాయి. దీంతో రూ.12 లక్షల వరకు నష్టం జరిగిందని రైతు పోతులయ్య వాపోయారు. 10 రోజుల్లో కోత కోయాల్సి ఉందని, పంటను అమ్మి ఉంటే దాదాపు రూ.10 లక్షల వరకు వచ్చేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వివరాలు నమోదు చేసుకున్నారు.

## రైతులకు సబ్సిడీపై నాణ్యమైన విత్తన వరి



కణేకల్లు: రైతులకు నాణ్యమైన విత్తన వరిని సబ్సిడీపై అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఏపీ సీడ్స్ మేనేజర్ సుబ్బయ్య తెలిపారు. స్థానిక వ్యవసాయ విత్తనోత్పత్తి క్షేత్రం కార్యాలయ ఆవరణలో నిల్వ ఉంచిన విత్తన వరిని ఆయన పరిశీలించారు. రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు విత్తన వరిని శ్రీకాళహస్తిలోని ప్రాసెసింగ్ యూనిట్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఏపీ సీడ్స్ మేనేజర్ విలేకర్లతో మాట్లాడారు. కణేకల్లులోని వ్యవసాయ విత్తనోత్పత్తి క్షేత్రంలో 135 ఎకరాల్లో పండించిన బీపీటీ–5204 రకం విత్తన వరి (ఫౌండేషన్ సీడ్)ని ఏపీ సీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాసెసింగ్ చేసిన అనంతరం ఆర్బీకేల ద్వారా రైతులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రైతులకు ఎంతమే సబ్సిడీ విత్తన వరి అవసరమో జిల్లా వ్యవసాయశాఖ అధికారి ద్వారా నివేదికలు తీసుకుంటామన్నారు. గతేడాది ఈ ఫాంలో పండించిన 1,502 క్వింటాళ్ల విత్తన వరిని రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు.


## పక్కాగా అసైన్డ్ పట్టాల పంపిణీ:జేసీ



చిత్తూరు : జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా అసైన్‌మెంట్ పట్టాల పంపిణీ చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు ఆదేశించారు. ఆయన కలెక్టరేట్ నుంచి అధికారులతో సమీక్ష నిర్వహించారు. జేసీ మాట్లాడూతూ నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం కింద లబ్ధిదారులకు పకడ్బందీగా రిజిస్ట్రేషన్ చేయించాలని స్పష్టం చేశారు. ఈ నెల 27 నుంచి ఫిబ్రవరి 9 వ తేదీలోపు మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సమీక్షలో కలెక్టరేట్ సూపరింటెండెంట్ మురళి పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరికలు

పుంగనూరు:మండలంలోని చంద్రమాకులపల్లెకు చెందిన తెలుగుదేశం నాయకు లు రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. అలకం బాబు, రామమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అహమ్మద్‌సాహెబ్, గులామ్‌వలిషా, ఖాజాఫీర్ , వై.నారాయణ , ఎస్.అల్లాభక్షు , కె.హరీష్ తదితరులు వైఎస్సార్ సీపీలో చేరారు. వీరందరికి మంత్రి పెద్దిరెడ్డి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన తెలుగుదేశం నేతలతో వైఎస్సార్‌సీపీ మరింత బలోపేతమైందని తెలిపారు.



# మహిళల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యం

పుత్తూరు: మహిళల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి ఆర్కే రోజా తెలిపారు. వడమాలపేటలో స్విమ్స్ ఆస్పత్రి వారు నిర్వహిస్తున్న పింక్ బస్ 150వ క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఉద్యోగాలు, చిన్న పాటి వ్యాపారాలతో పాటు కుటుంబ వ్యవహారాలను చూసుకునే మహిళలు తమ ఆరోగ్యం గురించి పట్టించుకోరన్నారు. అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మాత్రం వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని వెల్లడించారు. అందులో భాగంగానే పింక్ బస్ ద్వారా ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల వద్దకే వచ్చి సేవలందిస్తున్న పింక్ బస్ ద్వారా 40 ఏళ్లు నిండిన మహిళలకు గర్భాశయం, రొమ్ము, నోటి క్యాన్సర్‌కు సంబంధించిన వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారని వివరించారు. రూ.7 వేల నుంచి రూ.10 వేల వరకు ఖర్చయ్యే క్యానర్ నిర్ధారణ పరీక్షలను ది ప్రభుత్వం ఉచితంగా చేయిస్తోందని తెలిపారు. గ్రామీణ మహిళలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పింక్ బస్ తొలి వైద్య శిబిరాన్ని నగరి నియోజకవర్గంలోనే ప్రారంభించినట్లు గుర్తు చేశారు. అలాగే 100 శిబిరాన్ని వడమాలపేట మండలం టీసీ అగ్రహారంలోనూ. ఇప్పుడు 150వ క్యాంపును సైతం ఇక్కడే ఏర్పాటు


పింక్ బస్ వైద్య శిబిరం వద్ద మంత్రి రోజా తదితరులు

చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటి వరకు మొత్తం 14 పింక్ బస్ శిబిరాలు నిర్వహించినట్లు వివరించారు. భవిష్యత్‌లో రెండు బస్సులతో క్యాంపులు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మండలంలోని 748 కుటుంబాలకు స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను మంత్రి రోజా పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని రూ.5 లక్షల ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచారని తెలిపారు. స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వీ కుమార్, నేతలు సుబ్రమణ్యంరెడ్డి, యాదవేంద్రరెడ్డి, కరుణాకర్‌చౌదరి, సురేష్‌రాజు, నందయ్య, చైతన్య, లోకేష్‌రెడ్డి, చంద్రారెడ్డి, మునిబాబు, రాజశేఖర్, రాజేంద్ర, దొరస్వామి పాల్గొన్నారు.

# కుల గణన సర్వే పక్కాగా చేపట్టండి

## జెడ్పీ సీఈఓ నిదియాదేవి

కూడేరు: కుల గణన సర్వేను తప్పులు లేకుండా పక్కాగా చేపట్టాలని జెడ్పీ సీఈఓ నిదియాదేవి ఆదేశించారు. ఆదివారం కూడేరులోని ఎస్సీ కాలనీలో జరుగుతున్న కుల గణన సర్వేను ఆమె తనిఖీ చేశారు. సర్వే ఏవిధంగా చేస్తున్నారని ప్రజలతోను, సిబ్బందితోను ఆరా తీశారు. 1930లో కుల గణన సర్వే జరిగిందని, మళ్లీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేపడుతోందన్నారు. సర్వేపై నిర్లక్ష్యం వహించకుండా తొందరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ (ఏహెచ్ఏ) పోస్టుల భర్తీలో భాగంగా ఆన్‌లైన్ పరీక్షలో ఎంపికైన అభ్యర్థులకు సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని పశు సంవర్ధక శాఖ జేడీ డాక్టర్ వై.సుబ్రమణ్యంప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా పరిధిలో 473 పోస్టులకు గాను 919 మంది ఆన్‌లైన్ పరీక్షకు హాజరయ్యారని పేర్కొన్నారు. మెరిట్, రోస్టర్ ప్రకారం మొదటి విడతలో 206 మంది అభ్యర్థులు అర్హత సాధించారని తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలనకు నాలుగు బృందాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. సోమవారం ఉదయం 50 మంది, మధ్యాహ్నం 50 మందికి సర్టిఫికెట్ల పరిశీలన కోసం రావాల్సిందిగా సమాచారం ఇచ్చా మన్నారు. సీఎం పర్యటన సందర్భంగా ఈ నెల 23న గ్రామీణ ప్రాంతాల నుంచి ఉరవకొండకు వచ్చేందుకు అన్ని డిపోల నుంచి



ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నట్లు ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మాల్యవంతం మంజుల తెలిపారు. అనంతపురం రీజియన్ పరిధిలోని డిపోమేనేజర్లతో ఆమె ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఉరవకొండలో సీఎం వైఎస్ జగన్ హాజరయ్యే 'వైఎస్సార్ ఆసరా' సభ కోసం కండీషన్ బస్సులను పంపించాలని డీఎంలను ఆదేశించామన్నారు. మహిళా సాధికారత కోసం సీఎం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని కొనియాడారు. మహిళలు పెద్ద సంఖ్యలో సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఎం సభకు పంపే బస్సుల కండీషన్‌ను స్థానిక డీఎం బాలాజీతో కలిసి చైర్‌పర్సన్ పరిశీలించారు.

# విరబూసిన మామిడి- రైతుల్లో హర్షం

పుట్టపర్తి :జిల్లాలో మామిడి పూత విరగబూసింది. వర్షాభావ పరిస్థితుల్లోనూ రైతులు సరైన జాగ్రత్తలు తీసుకోవడంతో పూత విరగబూయడంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. జిల్లాలోని 32 మండలాల పరిధిలో దాదాపు 20 వేల హెక్టార్లలో మామిడి తోటలు ఉన్నాయి. సాధారణంగా డిసెంబర్ నాటికే పూత రావాల్సి ఉండగా ఈ ఏడాది కాస్త ఆలస్యమైంది. విరగబూసిన పూత నిలబడడానికి సరైన జాగ్రత్తలు తీసుకుంటే ఎకరాలకు 5 నుంచి 6 టన్నుల దిగుబడి ఉంటుందని రైతులకు ఉద్యానాధికారులు సూచిస్తున్నారు. మధుర ఫలంగా పిలుచుకునే మామిడిలో బేనీషా రకం పండుకు అత్యధిక ప్రాధాన్యత ఉంటోంది. జిల్లా వ్యాప్తంగా 20 వేల హెక్టార్లలో మామిడి సాగులో ఉండగా ఇందులో 95 శాతం తోటల్లో బేనీషా రకం మామిడినే రైతులు సాగు చేస్తున్నారు. బెంగళూరు, మల్లికా, ఖాదర్, మల్గూబ, నీలం తదితర రకాలు 5 శాతం ఉన్నాయి. గత ఏడాది వాతావరణ మార్పుల కారణంగా కొంత మేర దిగుబడి తగ్గినా ?గిట్టుబాటు ధరతో రైతులకు ఊరట దక్కింది. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొని కొంత ఆలస్యంగా పూత వచ్చినా పూత విగరబూయడంతో మంచి దిగుబడి సాధించేందుకు రైతులు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఉద్యాన శాఖాధికారులు సైతం విస్తృతంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, మామిడిలో పూత నిలబెట్టుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులను చైతన్య పరుస్తున్నారు. పూత విరగబూసిన తోటలు ఇప్పటికే వ్యాపారుల చేతుల్లోకి వెళ్లిపోయాయి. మామిడి చెట్ల వయసును బట్టి ధర నిర్ణయించి తోటలను సంరక్షిస్తున్నారు. మామిడి తోటల్లో జనవరి, ఫిబ్రవరి మాసాల్లో చేపట్టాల్సిన చర్యలపై డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం అధికారులు పలు సూచనలు చేసినట్లు జిల్లా ఉద్యానశాఖ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. ముఖ్యంగా పిందె రాలకుండా ఉండేందుకు 4.5 లీటర్ల నీటికి 1 మిల్లీలీటరు ఫ్లోనోఫిక్స్‌ను కలిపి పిచికారీ చేయాలి.



అలాగే 100 లీటర్ల నీటిలో ఒక గ్రాము 2,4-డీ పొడిని కలిపి పిచికారీ చేయాలి. తామర పురుగు, తేనె మంచు పురుగు అధికంగా ఉన్నప్పుడు లీటరు నీటికి ఫిప్రోనిల్ 2 మి లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రాములు కలిపి పిచికారీ చేయాలి. ఫిబ్రవరి చివరి వారం లేదా మార్చి నెలలో అకాల వర్షాల వల్ల వ్యాపించే తెగుళ్ల నివారణకు కాఫర్ ఆక్సీక్లోరైడ్ లేదా కాఫర్ హైడ్రాక్సైడ్ 3 గ్రాముల మందు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. చలి అధికంగా ఉన్న సమయంలో మామిడి పూత రావడం ఆలస్యమవుతుంది. తోటల్లో దున్నకం పూర్తయిన తర్వాత పోషకాలు పిచికారీ చేసి చెట్లలో పూమొగ్గలను ఉత్తేజపరచవచ్చు. లీటరు నీటికి పొటాషియం నైట్రేటు లేదా 13-0-45 ఎరువును 10 గ్రాములు, లీటరు నీటికి 10 గ్రాముల యూరియా సూక్ష్మ పోషకాల మిశ్రమం, పిచికారీ చేసుకోవాలి. మార్కెట్‌లో లభ్యమయ్యే ఫార్ములా-4, ఎఫ్-4, ఆగోమిన్ మ్యాక్స్ పోషకాలను లీటరు నీటికి 3 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలి. సూక్ష్మ పోషకాల వల్ల పూత బాగా వచ్చి ఎక్కువ పిందెలు రావడానికి ఉపయోగపడుతుంది.

# న్యాక్‌లో మెరుగైన గ్రేడింగ్ సాధనే లక్ష్యం

అనంతపురం: న్యాక్ (నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్)లో మెరుగైన గ్రేడింగ్ సాధనే లక్ష్యంగా సమష్టిగా కృషి చేయాలని సంబంధిత అధికారులకు ఎస్కేయూ వీసీ డాక్టర్ కె.హుస్సేన్‌రెడ్డి సూచించారు. న్యాక్ గ్రేడింగ్‌కు వెళ్లడానికి కాల పరిమితి దాటిన నేపథ్యంలో త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాక్ గ్రేడింగ్‌కు సంబంధించిన అంశాలపై వర్సిటీ పాలక భవనంలో డీన్‌లు, బోర్డ్‌ఆఫ్ స్టడీస్ చైర్మన్లు, విభాగాధిపతులతో సోమవారం ఆయన సమీక్షించారు. న్యాక్ గ్రేడింగ్‌కు సంబంధించిన అంశాల పర్యవేక్షణకు ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించారని విభాగాధిపతులు పేర్కొనగా, వెంటనే వారిని తప్పించి వర్సిటీ ఉన్నతాధికారులే బాధ్యత వహించాలని ఆదేశించారు. ఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నా.. వర్సిటీ వెబ్‌సైట్‌లో తాజా సమాచారం పొందుపరచకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. పీజీ అడ్మిషన్ల పెంపుదలపై ఇప్పటి నుంచే దృష్టి సారించాలన్నారు. అలాగే పీజీ



తరగతులు నిర్వహించని ప్రొఫెసర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎంవీ లక్ష్మయ్య, ప్రిన్సిపాల్ ఎ.కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# దారుణ ఘటన.. అసూయతో

## ఆవు పొదుగు కోసిన రైతు! చితకబాదిన స్థానికులు

హిందూపురం : ఇంటిల్లి పాదికీ నిత్యం పాలిచ్చే ఆ ఆవు పట్ల దాని యజమాని అమానుషంగా ప్రవర్తించాడు. తన వద్ద ఉన్నప్పుడు ఎక్కువ పాలు ఇవ్వని మరొక వ్యక్తికి ఆవును అమ్మేశాడు. అయితే అమ్మేసిన తర్వాత ఆవు ఎక్కువ పాలు ఇవ్వడం మొదలు పెట్టింది. దీంతో అసూయతో రగిలిపోయిన రైతు ఆ ఆవు పొదుగును కోసేశాడు. ఆగ్రహించిన స్థానికులు రైతును పట్టుకుని చితకబాదారు. అనంతరం పోలీసులకు పట్టించారు. ఈ అమానవీయ ఘటన హిందూపురం పట్టణంలోని శ్రీకంఠపురంలో మంగళవారం (జనవరి 23) చోటు చేసుకొంది. వివరాల్లోకెళ్తే.. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం పట్టణంలోని శ్రీకంఠపురంనకు చెందిన బీరప్ప అనే రైతుకు ఓ ఆవు ఉంది. అయితే ఆవే తక్కువ పాలు ఇస్తోందని వారం కిందట అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తికి దానిని విక్రయించాడు. ఆవును కొన్న సదరు వ్యక్తి నిత్యం ఆవుకు పచ్చిమేత, దాణా అందించడంతో అది ఎక్కువ పాలు ఇస్తోంది. ఈ విషయం తెలుసుకున్న బీరప్ప కోపంతో రగిలిపోయాడు. తన వద్ద ఉన్నప్పుడు తక్కువ ఇచ్చి, వారికి ఎక్కువ ఇస్తోందని బీరప్పలో అసూయ, ద్వేషం కలిగింది. దీంతో గడ్డివాము దగ్గర ఉన్న ఆవు వద్దకు వెళ్లి,



కత్తితో దాని పొదుగును కోసేశాడు.

ఆవు ఆర్తనాదాలతో విషయం గ్రహించిన స్థానికులు అతన్ని చితకబాది పోలీసులకు అప్పటించారు. బీరప్ప చేసిన పనికి నోరు లేని మూగ జీవి ప్రాణం అల్లాడిపోయింది. ఇంతటి దారుణానికి పాల్పడిన బీరప్పను కఠినంగా శిక్షించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసకుని, దర్యాప్తు ప్రారంభించారు.

# సాఫీగా సర్టిఫికెట్ల పరిశీలన



అనంతపురం: విలేజ్ అనిమల్ హస్బెండరీ అసిస్టెంట్స్ (వీఏహెచ్ఏ) పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా అర్హత పొందిన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టారు. అనంతపురం పశు సంవర్ధక శాఖ జేడీ కార్యాలయంలో రెండు జిల్లాల జేడీలు డాక్టర్ వై.సుబ్రహ్మణ్యం, డాక్టర్ శుభదాస్ సమక్షంలో డీడీలు డాక్టర్ వై.రమేష్‌రెడ్డి, డాక్టర్ సత్యరాజ్, డాక్టర్ టి.సుధాకర్ తదితరుల నేతృత్వంలో పలువురు ఏడీలు, పశువైద్యులు, క్లరికల్ స్టాఫ్ నాలుగు బృందాలుగా ఏర్పడి సర్టిఫికెట్లు నిశితంగా పరిశీలన చేశారు. రెండు జిల్లాల పరిధిలో 473 పోస్టులకు 919 మంది అభ్యర్థులు గత నెల 31 ఆన్‌లైన్ పరీక్షకు హాజరయ్యారు. డైరెక్టరేట్ పరిధిలోనే మెరిట్, రోస్టర్, కటాఫ్ మార్కుల ఆధారంగా తొలి విడతగా 206 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రకటించారు. ఈ క్రమంలో సోమవారం 105 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలన సాఫీగా జరిగినట్లు జేడీలు తెలిపారు. మంగళవారం మిగతా 101 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పనిచేస్తున్న వీఏహెచ్‌ఏలో బదిలీల తర్వాత ఖాళీలను బట్టి కొత్త అభ్యర్థులకు పోస్టింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

డొమెస్టిక్ డేటా ఎంట్రీ కోర్సులో ఈ నెల 30 నుంచి ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడాప్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు పెనుకొండలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కేశవరావు ఒక ప్రకటన విడుదల చేశారు. కళాశాలలోని స్కిల్ హబ్ సెంటర్‌లో మూడు నెలల పాటు కొనసాగే శిక్షణకు పది, ఇంటర్, డిగ్రీ ఆపై చదివిన వారు అర్హులు. శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. ఆసక్తి ఉన్న వారు స్కిల్ హబ్ సెంటర్ కో-ఆర్డినేటర్ శివప్రసాద్ (96767 06976)ను సంప్రదించవచ్చు.

# ప్రతిపాదనలే.. పనులెక్కడ?



పుత్తూరు,:జిల్లాలోని మార్కెట్ కమిటీ పరిధిలోని రోడ్లు అభివృద్ధికి రెండేళ్ల క్రితం మార్కెటింగ్ శాఖ అధికారులు హడావుడిగా ప్రతిపాదనలు పంపాలని కోరారు. దీంతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 22 మార్కెట్ కమిటీల పాలకవర్గ సభ్యులు, కార్యదర్శులు హడావుడిగా వాటిని గుర్తించి జిల్లా అధికారులకు నివేదించారు. వాటికి పంచాయతీ రాజ్‌శాఖ ద్వారా అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మొత్తం 257 పనులు, 712.5 కిమీ మేర రోడ్లకు రూ.70.66 కోట్లు అవసరమని నివేదించారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఆయా కమిటీల పరిధిలో ఉన్న ఆస్తులను నాబార్డుకు తనఖా పెట్టి నిధులు తెచ్చి రోడ్లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వం తలచింది. ఇందుకు నాబార్డు అంగీకరించలేదు. ఫలితంగా రెండేళ్లుగా ఈ దస్త్రాలు ప్రభుత్వం వద్దే పెండింగ్‌లో ఉన్నాయి. పుత్తూరు మార్కెట్ కమిటీ పరిధిలోని వడమాలపేట మండలంలో నాలుగు రోడ్ల అభివృద్ధికి కమిటీ తీర్మానం చేసి ప్రభుత్వానికి నివేదించగా ఆమోదం లభించింది. రుణాలు తీసుకుని రోడ్లు అభివృద్ధి చేయాలని తలచినా నాబార్డు అధికారులు రిక్తహస్తం చూపడంతో పనులు చేపట్టలేదు. గతంలో మార్కెట్ కమిటీలకు చెక్‌పోస్టుల ద్వారా ఆదాయ వనరులు పుష్కలంగా వచ్చేవి. ధాన్యం, మామిడి సీజన్‌లో సెస్ ద్వారా ఆదాయం వచ్చేది. వీటిని ప్రభుత్వం రద్దు చేయడంతో ప్రస్తుతం కమిటీల్లో వేతనాలకు కూడా వెంపర్లాడాల్సిన దుస్థితి. కమిటీలకు ఆదాయం పుష్కలంగా ఉన్న సమయంలో గ్రామాల్లో పశువైద్య శిబిరాలు, రోడ్ల మరమ్మతులకు నిధులు ఆయా కమిటీల ఆదాయం నుంచి కొంత ఖర్చు చేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో కమిటీలను తనఖా పెట్టి రుణాలు పొంది రోడ్లు నిర్మాణం చేపట్టాలన్న ప్రభుత్వం ఆలోచనకు నాబార్డు గండి కొట్టింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదించిన రోడ్ల మరమ్మతులు గత రెండేళ్లుగా చేపట్టలేదు. దీంతో ప్రజలు వాటిపైనే రాకపోకలు సాగించలేక తిప్పలు పడుతున్నారు.

# బెయిల్‌పై విడుదలైన ఖైదీ.. అదే జైలు బయట

## బైఠాయించి నిరసన! కారణం ఇదే!

రాజమండ్రి, : రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన ఖైదీ.. జైలు ఎదుట రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశాడు. దొంగతనం కేసులో అరెస్టు అయిన సదరు వ్యక్తి.. ఈ నెల 3వ తేదీన జైలు నుంచి విడుదలయ్యాడు. రిమాండ్‌లో వేసినప్పుడు తనవద్ద ఉన్న ఎనిమిది వందల అరవై రూపాయలు ఇవ్వకుండా జైలు సిబ్బంది తిప్పించుకుంటున్నారని ప్లకార్డ్ తో నిరసన తెలిపాడు. దీంతో పోలీసులు ఆ వ్యక్తిని కొట్టుకుంటూ జైలు లోపలికి బలవంతంగా తీసుకుపోయారు. దీంతో ఈ వ్యవహారం కాస్తా స్థానికంగా చర్చణీయాంశంగా మారింది. అసలేం జరిగిందంటే.. విజయనగరం జిల్లా ఎస్ కోటకు చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి మూడు నెలల క్రితం రాజమండ్రి సెంట్రల్ జైలుకు దొంగతనం కేసులో అరెస్ట్ అయ్యాడు. అనంతరం రిమాండ్ మీద జైలుకు వెళ్లాడు. ఆ సమయంలో అతని వద్ద రూ.860 ఉన్నాయని, వాటిని పోలీసులు తీసుకున్నారట. బెయిల్‌పై విడుదలైన తర్వాత అతనికి రావల్సిన డబ్బు పోలీసులు చెల్లించలేదని రాజమండ్రి సెంట్రల్ జైలు ఎదుట బైఠాయించి నిరసన తెలపసాగాడు. తనకు రావలసిన 860 ఎందుకు ఇవ్వడం లేదంటూ ఓ పవిత్రమైన న్యాయమా.. దైవ సమానమైన న్యాయమా.. ఈ పేదవాడికి న్యాయం చేయండి అంటూ జైలు బయట నిరసన తెల్పుతున్నాడు. దీంతో విసిగెత్తిపోయిన పోలీసులు నిరసన వ్యక్తం చేస్తున్న శ్రీనివాస్‌ను బలవంతంగా కొట్టుకుంటూ జైలు లోపలికి తీసుకు వెళ్లారు. బెయిల్ పై బయటకు వచ్చిన వ్యక్తిని జైలు పోలీసులు కొట్టుకుంటూ లోపలికి తీసుకెళ్లడంపై స్థానికంగా చర్చకు దారి తీసింది. కేసు నమోదు చేయకుండా



జైలు అధికారులు జైల్ లోపలికి తీసుకువెళ్లడానికి వీళ్లేదంటూ అడ్వకేట్లు అంటున్నారు. పోలీసులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారంటూ విమర్శలు వస్తున్నాయి. దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా దుగ్గిరాలలో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికంగా ఉన్న శుభం మహేశ్వరి శీతల గిడ్డంగిలో శుక్రవారం (జనవరి 18) సాయంత్రం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పెద్ద ఎత్తున మంటలు ఎగసి పడ్డాయి. దీంతో పరిసర ప్రాంతాల్లో దట్టంగా పొగలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది 5 ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను ఆర్పి వేసేందుకు ప్రయత్నించారు. నుంచి మరో వాహనాన్ని తెప్పించినట్లు ప్రాంతీయ అగ్ని మాపక అధికారి షేక్ జిలాని మీడియాకు తెలిపారు.

# ఇంకా ఎన్నాళ్లీ యాతన!

పెద్దాపురం: అధ్వానంగా మారిన రహదారులపై ప్రయాణం చేయలేక వాహనచోదకులు నరకయాతన అనుభవిస్తున్నారు. అడుగడుగునా గుంతలు, ఛిద్రమైన రూపుకోల్పోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి పెద్దాపురం మండలం కట్టమూరు, జె.తిమ్మాపురం నుంచి జగ్గంపేట వెళ్లే ర.భ.శాఖకు చెందిన ప్రధాన రహదారి గుంతలమయంగా ఉంది. 2016లో సుమారు రూ.5 కోట్లతో దీనిని ప్రారంభించారు. గుత్తేదారుకి ఇంకా రూ.కోటి వరకు బకాయిలు పడడంతో చేసేదిలేక మధ్యలో పనిని వదిలేశాడు. ఈ రహదారి కాకినాడ, సామర్లకోట, పెద్దాపురం, జగ్గంపేట, గోకవరం, ఏలేశ్వరం, ఏజెన్సీ మండలాలకు వెళ్లే ప్రధాన మార్గం కావడంతో నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నుంచి కాకినాడ జిల్లా పెద్దాపురం, సామర్లకోట మీదుగా కాకినాడకు ఏడీబీ ప్రధాన రహదారి వెళ్తోంది. సుమారు 25 కి.మీ. రహదారి విస్తరణకు సుమారు రూ.300 కోట్లు కేటాయించారు. ఇప్పటి వరకు



సుమారు రూ.200 కోట్లు బిల్లులు చెల్లించారు. ఇంకా రూ.100 కోట్ల వరకు బిల్లులు చెల్లించకపోవడంతో గుత్తేదారుడు రహదారి నిర్మాణాన్ని మధ్యలో నిలుపుదల చేశాడు.

### ఓటింగ్ శాతం పెంచేలా

# చైతన్యపర్చాలి: కలెక్టర్



నల్గొండ : పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ నియోజకవర్గంలో అతితక్కువ పోలింగ్‌శాతం జరిగిన నల్గొండలోని పోలింగ్ కేంద్రాలను ఆర్డీవో రవితో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఆయా కేంద్రాల బాధ్యులైన బీఎల్‌వోలును అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. నల్గొండ పరిధిలో 108, 109, 111, 112, 115, 116, 132, 136 పోలింగ్ కేంద్రాలు పోలింగ్‌శాతం తక్కువ నమోదైందన్నారు. ఆయా ప్రాంతాల్లో ఓటర్లను చైతన్య పరిచి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటింగ్‌లో పాల్గొనేవిధంగా చూడాలని సూచించారు. జనవరి 1 నాటికి 18 ఏళ్లు వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల కోసం డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు వచ్చే నెల 6 తేదీ లోపు తమ ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో రవి, తదితరులు పాల్గొన్నారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఉప ఎన్నిక కోసం ఓటర్ల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరుగా నమోదు చేసుకున్న పట్టభద్రులు కూడా మళ్లీ కొత్తగా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. ఇప్పటి వరకు 72408 మంది పట్టభద్రులు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ఓటరుగా నమోదుకు డిగ్రీ ఉత్తీర్ణులై 2023 నవంబరు 1వ తేదీ నాటికి మూడు సంవత్సరాలు పూర్తి అయిన వారు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో ఓటు హక్కు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. తహసీల్దార్ కార్యాలయాల్లో నేరుగా దరఖాస్తు ఫాం 18ను అందచేయవచ్చని తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన వారు ప్రొవిజనల్ సర్టిఫికెట్ లేదా మార్కుల ధృవీకరణ పత్రం, లేదా డిగ్రీ పట్టా జీరాక్స్ పత్రాలపై గెజిటెడ్ అధికారి సంతకం చేయించి దరఖాస్తుకు జత చేయాలని చెప్పారు. ఓటు నమోదుకు ఫిబ్రవరి 6వ తేదీ తుది గడువని వివరించారు. పట్టభద్రులంతా ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ఏజెన్సీలపై ధరల భారం పాఠశాలల్లో

# లోపిస్తున్న భోజన నాణ్యత



ఆత్మకూరు(ఎం): ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహించే పాఠశాలలకు హాజరయ్యేది పేద విద్యార్థులే. వారికి ఒక పూట పోషక విలువలతో కూడిన భోజనం అందించే ఉన్నత లక్ష్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సర్కారు స్కూళ్లలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నాయి. పథకం అమలు తరువాత విద్యార్థుల హాజరు పెరగడంతో పాటు డ్రాపౌట్ల సంఖ్య గణనీయంగా తగ్గిందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని మహిళా సంఘాల సభ్యులే తయారు చేస్తున్నారు. పథకం ఉద్దేశం బాగానే ఉన్నా.. విపణిలో పెరిగిన సరకుల ధరలకు అనుగుణంగా ప్రభుత్వాలు ధరలు సవరించకపోవడంతో తాము నష్టాల పాలవుతున్నామని మధ్యాహ్న భోజనం నిర్వాహకులు వాపోతున్నారు. మధ్యాహ్న భోజనం పథకం అమలుకు 1 నుంచి 8వ తరగతి విద్యార్థులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 శాతం చొప్పున నిధులను కేటాయిస్తాయి. 9, 10వ తరగతుల విద్యార్థులకు అయ్యే ఖర్చులను రాష్ట్ర సర్కార్ వంట ఏజెన్సీలకు చెల్లిస్తోంది. ప్రభుత్వమే ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 100 గ్రాములు, ఉన్నత పాఠశాల విద్యార్థులకు 150 గ్రాముల చొప్పున బియ్యాన్ని సరఫరా చేస్తుంది. పప్పులు, నూనె, కూరగాయలు, ఇతర వంట సరకులు, వంట చెరకు లేదా ఎల్పీజీ కోసం కుకింగ్ కాస్ట్ కింద ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు ఒక్కో విద్యార్థి పేరున రూ.5.45లు, తొమ్మిది, పదో తరగతుల ఒక్కో విద్యార్థికి రూ.8.17లు, ఒక్కో గుడ్డుకు రూ.ఐదు రూపాయలు ప్రభుత్వం వంట ఏజెన్సీల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. విపణిలో సరకులకు, గుడ్లకు పెరిగిన ధరలకు అనుగుణంగా చెల్లింపులను ప్రభుత్వాలు సవరించకపోవడంతో మధ్యాహ్న భోజన నిర్వాహకులపై ఆర్థిక భారం పెరుగుతోంది. బడులకు సెలవులు మినహా నెలంతా విద్యార్థులకు వండి వడ్డించినా గౌరవ వేతనంగా నెలకు రూ.వెయ్యి ప్రభుత్వం అందించేది. గత జులై నుంచి రూ.మూడు వేలకు పెంచారు. ఇందులో కేంద్రం వెయ్యి, రాష్ట్ర ప్రభుత్వం రూ.రెండు వేలు చెల్లిస్తోంది. కేంద్రం నుంచి వచ్చే రూ.వెయ్యి జులై వరకు మాత్రమే వారం క్రితం జమ కాగా ఆగస్టు నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే రూ.రెండు వేలు డిసెంబర్ వరకు చెల్లించారు. కిరాణ సరకులు, కూరగాయలకు ఇచ్చే కుకింగ్ కాస్ట్ 1 నుంచి 8 తరగతులకు ఆగస్టు వరకు చెల్లిపులు కాగా సెప్టెంబరు నుంచి డిసెంబరు వరకు నాలుగు నెలలు పెండింగ్‌లో ఉన్నాయి. 9, 10వ తరగతులకు చెల్లించే కుకింగ్ కాస్ట్ డిసెంబరు వరకు పూర్తయ్యాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండిపెడితే నష్టాలే వస్తున్నాయి. కిరాణ, గుడ్లు, కూరగాయల డబ్బులు, జీతం నాలుగైదు నెలలకోసారి జమ అవుతున్నాయి.

# అటకెక్కిన చెత్తశుద్ధి



సూర్యాపేట : గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పంచాయతీలకు తగిన ఆదాయం సమకూర్చాలనే లక్ష్యంతో గత రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీలో కంపోస్ట్ షెడ్లను నిర్మించింది. ఒక్కో షెడ్డు నిర్మాణానికి రూ.12 లక్షలు వెచ్చించింది. గ్రామాల పరిశుభ్రతకు ప్రభు త్వం తీసుకున్న నిర్ణయం మంచిదే అయినా కింది స్థాయి ఉద్యోగుల అలసత్వం కారణంగా నిర్మాణాలు నిరుపయోగంగా మారుతున్నాయి. కొన్ని పంచాయతీల్లో షెడ్లు గ్రామానికి దూరంగా ఉండటంతో వినియోగించడం లేదు. ప్రతి పంచాయతీకి ఒక ట్రాక్టర్ సమకూర్చడంతో చెత్తాచెదారం సేకరణ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేవు. కొన్ని చోట్ల చెత్త సేకరణ నిత్యం జరగకపోవడంతో గ్రామీ ణులు ఖాళీ స్థలాల్లోనే పడేస్తున్నారు. వర్షాకాలంలో ఆ చెత్త తడిసి దుర్గంధం వెదజల్లుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1740 గ్రామ పంచాయతీలకు గత ప్రభుత్వం ఒక ట్రాక్టర్‌తోపాటు, నీళ్ల ట్యాంకర్ కేటాయించింది. గ్రామాల్లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించేందుకు గతంలో బుట్టలు పంపిణీ చేసింది. వీటిని కొంత వరకే పంపిణీ చేయగా.. చాలా మందికి చెత్త బుట్టలు రాకపోవడంతో వారు తడి, పొడి చెత్తను వేరు చేయకుండా ఇష్టానుసారంగా అందిస్తున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది తడి, పొడి చెత్తను వేరు చేసి షెడ్లలో వేసి ఎరువు తయారు చేయాలి. ఇలా తయారైన ఎరువును గ్రామ పంచాయతీలు విక్రయించి అదనపు ఆదాయాన్ని పెంచుకోవాలనేది వీటి ఉద్దేశం. చాలా వరకు గ్రామాల్లో ఎరువు తయారు చేస్తున్న దాఖలాలే లేవు. కంపోస్టు షెడ్లు నిరుపయోగంగా ఉంటుండటంతో ప్రభుత్వ ఆశయం నెరవేరడం లేదు. సేంద్రియ ఎరువు తయారు చేసేలా కంపోస్టు షెడ్లు నిర్మించారు. బ్లాకుల వారీగా నిర్మాణాలు చేపట్టారు. వీటిలో చాలా రోజుల వరకు చెత్తను నిల్వచేసి సేంద్రియ ఎరువుగా మారుస్తారు. ఈ షెడ్లు గ్రామాలకు దూరంగా ఉండటంతో నిరుపయోగంగా మారాయి. జాగా లేదని కొద్ది స్థలంలో నిర్మాణం చేపట్టి వదిలేశారు. ఒకే స్థలంలో శ్మశాన వాటిక, పక్కనే కంపోస్టు షెడ్లు కట్టారు. అధికారులు స్పందించి వెంటనే వీటిని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన కంపోస్టు షెడ్లను వెంటనే వినియోగంలోకి తీసుకొస్తాం. గ్రామాల్లో నిత్యం చెత్త సేకరణ జరిగేలా పంచాయతీ కార్యదర్శులను ఆదేశిస్తాం. షెడ్లలో సేంద్రియ ఎరువు తయారీ చర్యలు తీసుకుంటాం.

# స్థాయి పెరిగితేనే వైద్య సేవలు మెరుగు




పాల్వంచ: జిల్లా కేంద్రంలో ముఖ్య భాగం. ఆపై పారిశ్రామిక పట్టణం. ఏజెన్సీ ప్రాంతానికి ముఖద్వారం. వెరసి.. పాల్వంచలో ప్రభుత్వ ఆధునిక వైద్య సేవలకు ఎంతో డిమాండ్ ఉంది. సర్కారు సేవలపరంగా 'సంజీవని'గా పేరొందిన స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆశించిన స్థాయిలో సేవలు అందుబాటులోకి రాకపోవడం నిరాశాజనకం. సీహెచ్‌సీపై ఇంకెన్నాళ్లీ చిన్నచూపు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పాల్వంచలో నాలుగెకరాల విస్తీర్ణంలో ఉన్న సీహెచ్‌సీ ప్రస్తుత పడకల సామర్థ్యం 50. అయినప్పటికీ రద్దీ కారణంగా నిర్వాహకులు 85 పడకలకు పెంచి సేవలందిస్తున్నారు. రాష్ట్ర వైద్య శాఖ ఉన్నతాధికారులు కొద్దినెలల క్రితం 100 పడకల ఆసుపత్రి అప్‌గ్రేడ్ ప్రతిపాదనలు కోరింది. వాటిని పంపిన తర్వాత ఎలాంటి పురోగతి లేదు. ఫలితంగా అరకొర వైద్య సిబ్బంది, యంత్ర పరికరాలతో నెట్టుకురావాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే ఇల్లెందు, అశ్వారావుపేట, భద్రాచలం నియోజకవర్గ కేంద్రాల ఆసుపత్రులను మాత్రం వంద పడకలకు పెంచుతూ ఇటీవల ఉత్తర్వులు జారీకావడం గమనార్హం. రూ.6 కోట్ల నిధులు, ఫ్లోర్, లిఫ్ట్ సదుపాయం, మరికొందరు వైద్య సిబ్బందిని సమకూర్చితే మెరుగైన సేవలందించేందుకు వీలు కలుగుతుంది. డయాలసిస్ సేవలు విస్తరించాల్సి ఉంది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైద్యశాఖ ఉన్నతాధికారులు ఈ దిశగా దృష్టిసారిస్తే మేలు. ఓపీ పెరుగుతున్నా స్థాయికి మించి.. ఓపికతో సేవలందిస్తున్నాం. దవాఖానా స్థాయి వంద పడకలుగా అప్‌గ్రేడ్ చేయాలని ఉన్నతాధికారులకు పలుమార్లు నివేదించాం. ప్రతిపాదనలను రాష్ట్ర వైద్యశాఖ ఉన్నతాధికారులకు అందజేశాం. వాటిని ఆమోదించి పడకలు పెంచితే, వైద్య నిపుణులతో పాటు యంత్ర పరికరాలు సమకూరుతాయి. మన్యం ప్రాంత పేదలకు మెరుగైన సేవలందించే వీలు కలుగుతుంది.

# ఈ-శ్రమ్ నమోదు అంతంతే!



సూర్యాపేట: ఈ-శ్రమ్ నమోదుపై అవగాహన కల్పిస్తున్న కార్మిక శాఖ అధికారులు సూర్యాపేట కలెక్టరేట్, న్యూస్‌టుడే: అసంఘటిత రంగ కార్మికులకు ప్రయోజనం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ-శ్రమ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో తమ పేర్లను నమోదు చేసుకుంటే బీమా సౌకర్యంతోపాటు ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, పరిశ్రమల్లో పని చేసే కార్మికులకు పీఎఫ్‌తోపాటు కొందరికి ఈఎస్‌ఐ సౌకర్యం ఉంటుంది. అసంఘటిత రంగంలో పని చేసే రోజువారి కూలీలు, ఇతర కార్మికులకు ఎలాంటి ప్రయోజనాలు ఉండవు. ఇలాంటి వారికి మేలు చేకూర్చేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ-శ్రమ్ పథకాన్ని ప్రవేశపెట్టింది. కానీ, ఉమ్మడి నల్గొండ జిల్లాలో అనేక మంది కార్మికులు అసంఘటిత రంగంలో పని చేస్తున్నా.. అవగాహనలేక ఈ పథకంలో నమోదుకు ముందుకు రావడం లేదు. సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలో 11 లక్షల మంది అసంఘటిత కార్మికులు ఉండగా..ఇప్పటివరకు ఐదు లక్షల మంది మాత్రమే ఈ-శ్రమ్ నమోదు చేసుకున్నారు. ఈ-శ్రమ్‌లో నమోదు చేసుకున్న కార్మికుడికి 12 అంకెలతో ప్రత్యేక గుర్తింపు కార్డు వస్తుంది. దీనిద్వారా అన్ని రకాల సామాజిక భద్రత పథకాలు వర్తిస్తాయి. ప్రమాదంలో మరణిస్తే ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన కింద రూ.2 లక్షలు, అంగ వైకల్యం పొందితే రూ. ఒక లక్ష అందిస్తారు. ఏడాది పాటు ఈ బీమా ప్రయోజనానికి అర్హులు. ఆ తరువాత రెన్యూవల్ చేసుకోవాలి. నమోదుకు ఆధార్, బ్యాంక్‌ఖాతా, ఫోన్‌నెంబర్, నామినీ వివరాలు అందజేయాల్సి ఉంటుంది. ఈ-శ్రమ్‌లో నమోదుకు 16 సంవత్సరాల నుంచి 29 సంవత్సరాల వయస్సు ఉండి అసంఘటిత రంగంలో పని చేసే కార్మికులు అర్హులు. వ్యవసాయ కూలీలు, రైతులు, మత్స్యకారులు, భవన నిర్మాణం, దర్జీ, వీధి వ్యాపారులు, కల్లుగీత, రిక్షా, బీడీ కార్మికులు, ఇంటి పని, కొరియర్ బాయ్స్, మధ్యాహ్న వంట పనివారు, హమాలీలు, గుమస్తాలు, తదితర కార్మికులు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. ఈ-శ్రమ్‌లో నమోదులో చేసుకుంటే ప్రయోజనాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంలో నమోదు చేసుకునేలా కార్మికులకు అవగాహన కల్పిస్తున్నాం.

# భవన నిర్మాణాల్లో నిబంధనలు తూచ్



సత్తుపల్లి,: సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో నిబంధనలను తుంగలోకి తొక్కి యథేచ్ఛగా భవన నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతులు ఒకతీరు, నిర్మాణాలు మరో తీరుగా ఉంటున్నాయి. ప్రస్తుతం ఇళ్ల స్థలాల ధరలు అమాంతంగా పెరిగిపోవడం, నిర్మాణ ఖర్చులు భారంగా మారడంతో ప్రజలు అపార్ట్‌మెంట్లపై దృష్టి సారించారు. దీంతో కొందరు బిల్డర్లు జాతీయ రహదారికి సమీపంలో, పలు వార్డుల్లో ఉన్న స్థలాల్లో పెద్దఎత్తున బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో కొందరు అనుమతులను అతిక్రమించి ఇష్టానుసారంగా భవనాలను నిర్మిస్తున్నారు. కనీసం సెల్లార్లు లేకపోవడం, సెట్‌బ్యాక్ వదలకుండా, నిబంధనలకు విరుద్ధంగా పెంటు హౌస్‌లు నిర్మిస్తున్నారు. కొన్ని అంతస్తులకు అనుమతులు తీసుకుని అంతకు మించిన అంతస్తులు నిర్మిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇంత జరుగుతున్నా పురపాలక అధికారులు మొక్కుబడి నోటీసులతో చేతులు దులిపేసుకుంటున్నారు. ఇదే అదునుగా కొన్ని రోడ్లల్లో డ్రైనేజీలపైకి ప్రహరీలు, ఇళ్లను ఇష్టారాజ్యంగా నిర్మిస్తున్నారు. డ్రైనేజీలు లేని ప్రాంతాల్లో నివాసాలు నిర్మించడంతో భవిష్యత్తులో ఇబ్బందులు తప్పేలా లేవు. మరోవైపు చుట్టూ స్థలం వదలడం లేదు. ఒకవేళ భవిష్యత్‌లో అగ్నిప్రమాదాలు వంటివి సంభవిస్తే ఇరుకు మార్గాల్లో పెనుముప్పు వాటిల్లే అవకాశం ఉంది. అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారికి మున్సిపల్ అధికారులు నోటీసులను ఇచ్చినా బిల్డర్లు, భవన యజమానులు తీరు మార్చుకోవడం లేదు. అనుమతులు తీసుకోకుండా జాప్యం చేస్తున్నారు. ఇప్పటికే సత్తుపల్లిలోని వేంసూరు రోడ్డు, నేతాజీ రోడ్డు, విద్యానగర్, శ్రీనివాస టాకీస్ రోడ్డు, గుడిపాడు రోడ్డులో ఇలా ఎనిమిది మంది భవన యజమానులు, బిల్డర్లకు మున్సిపల్ అధికారులు నోటీసులను అందజేశారు. పలు నిర్మాణ పనులను కూడా నిలుపుదల చేశారు. నోటీసులు అందుకున్న వారు స్పందించకుంటే చర్యలు తీసుకుంటాం. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి భవనాలను నిర్మిస్తే సహించేది లేదు. అవసరమైతే మౌఖిక ఆదేశాలు కూడా ఇచ్చి కఠినమైన చర్యలు తీసుకుంటాం.

# ఉపాధి కోరుతున్నా.. లక్ష్యంలో కోత



కొత్తగూడెం : గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించే లక్ష్యంతోనే ప్రభుత్వాలు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్నాయి. స్థానికంగానే పనులు గుర్తించి పూర్తిచేయించడం, సకాలంలో వేతనాలు జమ చేయడం ద్వారా కూలీలకు లబ్ధికలుగుతుంది. కానీ, గతేడాదితో పోల్చిచూస్తే ప్రస్తుత సంవత్సరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పలు కారణాలతో పనిదినాలను కుదించారు. ఇది గ్రామీణ ప్రాంత ప్రజల ఉపాధిపై ప్రభావం చూపనుంది. జిల్లాలో ఉపాధి హామీ పథక పనుల ప్రణాళిక సిద్ధమైంది. 2024-25లో లక్ష్యం పూర్తి చేసేందుకు 50,53,854 పని దినాలు ఖరారు చేశారు. 2023-24లో సుమారు 56 లక్షల పనిదినాలను లక్ష్యంగా విధించారు. ఈసారి 6 లక్షలకు లక్ష్యం కుదించారు. మొత్తం 1,34,112 జాబ్ కార్డులు, 2,29,995 మంది కూలీలున్నారు. ప్రతి కుటుంబానికి వంద రోజుల ఉపాధి లక్ష్యమని ఉన్నతాధికారులు పేర్కొంటున్నా... ఏటేటా గుర్తించే పనులు, పూర్తిచేసే రోజుల సంఖ్యను తగ్గిస్తూ రావడం కూలీలను నిరాశకు గురిచేస్తోంది. పథకం నిర్వహణలో కేంద్ర ప్రభుత్వ కఠిన నిబంధనలు, ఉదయంతో పాటు సాయంత్రం వేళలోనూ పనుల కేటాయింపు, కూలీల ముఖ గుర్తింపు, 'నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం' యాప్‌లో వివరాల అప్‌లోడ్, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాల అనుసంధానం తదితర కారణాలతో అర్హులైన వారు కొందరు ఉపాధికి నోచుకోవడం లేదు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో అర్హులందరికీ కోరిన మేర ఉపాధి చూపాలన్న డిమాండ్ వినిపిస్తోంది. 'కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి వంద రోజుల పని చూపుతాం. సాంకేతిక పరిజ్ఞానం, ఆధార్ అనుసంధానంతో పథకం నిర్వహణలో అక్రమాలు తగ్గి పారదర్శకత పెరిగింది. బోగస్ కూలీల సంఖ్య పూర్తిగా తగ్గింది. ఎవరైనా పనులకు దూరమైతే వారిని గుర్తించి న్యాయం జరిగేలా చూస్తున్నాం' అని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి మధుసూదన్‌రాజు అన్నారు.

# సర్కారు బడులకు ఎన్నికల కళ



కరీంనగర్ :జిల్లాలోని సర్కారు బడులకు ఎన్నికల కళ రానుంది. స్కూళ్ల అభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వామ్యం చేసేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాఠశాలల యజమాన్యాల కమిటీల(ఎస్‌ఎంసీ) ఎన్నికల ప్రకటనను విద్యాశాఖ జారీ చేసింది. విద్యార్థుల ప్రవేశాల సంఖ్య పెంపు మొదలు నిధుల ఖర్చు, సదుపాయాల కల్పనలో ఈ కమిటీలే కీలకం. 2019లో జిల్లాలోని పాఠశాలల్లో ఈ కమిటీల కొలువుదీరగా.. కరోనా కారణంగా వాటి కాలాన్ని విద్యాశాఖ ఇప్పటివరకు పెంచుతూ వచ్చింది. పాఠశాల చదువు పూర్తి చేసి లేదా ఇతర పాఠశాలలకు వెళ్లిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కమిటీల్లో ఉండటంతో చాలా పాఠశాలల్లో సమస్యలు పరిష్కారానికి నోచడం లేదు. రాష్ట్ర విద్యాశాఖ మంజూరు చేసిన నిధుల ఖర్చు విషయంలో కూడా పలు అవాంతరాలు ఏర్పడుతున్నాయి. జిల్లాలో మొత్తం 674 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వాటిల్లో 47 వేల మంది వరకు విద్యార్థులు చదువుతున్నారు. అన్ని పాఠశాలల్లో యజమాన్య కమిటీలను 2016 జులైలో ఏర్పాటు చేశారు. ఈ కమిటీలు మధ్యాహ్న భోజనం, విద్యార్థుల హాజరు, ఏకరూప దుస్తుల పంపిణీని పర్యవేక్షిస్తాయి. మన ఊరు-మన బడి పథకం అమలు తీరు, సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడం వంటివి చేస్తాయి. పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుంది. పాఠశాలల కోసం ప్రభుత్వం పలు రకాల నిధులను ఎస్‌ఎంసీ ఛైర్మన్, ప్రధానోపాధ్యాయుడి సంయుక్త బ్యాంకు ఖాతాల్లోనే వేస్తారు. జిల్లాలోని పలు పాఠశాలల్లో ఈ కమిటీల అండతోనే వసతులు సమకూరగా, విద్యార్థుల సంఖ్య కూడా పెరిగింది. కొన్నిచోట్ల మాత్రం ఈ కమిటీలు పెత్తనాన్ని చెలాయించడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. విద్యాశాఖ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ఈ కమిటీల భాగస్వామ్యం ఉంటుంది. ఎస్‌ఎంసీ కమిటీల్లోని పలు పదవుల కోసం తల్లిదండ్రుల మధ్య పోటీ నెలకొననుంది. నాలుగేళ్లుగా కొత్త కమిటీల్లో వివిధ పదవులను చేపట్టేందుకు చాలా మంది తల్లిదండ్రులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈనెల 29న పాఠశాలల్లో ఎస్‌ఎంసీ కమిటీలకు తల్లిదండ్రులతో ఎన్నికలు నిర్వహించి ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సభ్యులను ఎన్నుకోనున్నారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో 10 మంది సభ్యులు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో 14 మంది సభ్యులతో కమిటీలను ఎన్నుకుంటారు. ఈనెల 20న తల్లిదండ్రుల జాబితాను, 24న తుది జాబితాను ప్రకటిస్తారు. పాఠశాల ఓటర్ల జాబితాలో తల్లి లేదా తండ్రి లేదా సంరక్షుడిలో ఒక్కరికే ఓటు వేటసే అర్హత ఉంటుంది. ప్రతి తరగతికి ముగ్గురు సభ్యులుండగా.. వీరిలో ఇద్దరు మహిళలుంటారు. ప్రధానోపాధ్యాయులు కన్వీనర్‌గా, సీనియర్ ఉపాధ్యాయులు, వార్డు సభ్యుడు, ఏఎన్ఎం, మహిళా సమాఖ్య అధ్యక్షుడు, అంగన్‌వాడీ కార్యకర్త ఎక్స్ అఫీషియో సభ్యులుగా వ్యవహరిస్తారు. ఇద్దరు కో-ఆప్షన్ సభ్యులుంటారు. ఎన్నికైన సభ్యుల్లో ఇద్దరిని ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లుగా నియమిస్తారు.


# మధుమేహ వ్యాధిగ్రస్తులు ఆరెంజ్ జ్యూస్ తాగొచ్చా.. ?



ఎవరికైనా మధుమేహం వస్తే దాని బారి నుంచి తప్పించుకోవడం అంత సులభం కాదు. షుగర్ వ్యాధి సంభవించడానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనది జీవనశైలి. బిజీ లైఫ్, ఆహారపు అలవాట్లు, ఒత్తిడికి లోనవడం వంటి కారణాలతో మధుమేహం బారిన పడతారు. అయితే ఈ షుగర్ వ్యాధిని చాలా మంది ఆలస్యంగా గుర్తిస్తారు. మధుమేహం బారిన పడ్డామని 90 శాతం మందికి ముందుగా అస్సలు తెలియదు. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులు ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. శీతాకాలంలో నారింజ వంటి పండ్ల రసాలను తాగాలా వద్దా అనే గందరగోళం షుగర్ పేషెంట్లలో ఉంటుంది. మరి నిపుణుల ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. మామిడి పండ్లు తినాలంటే వేసవికాలం కోసం ఎదురుచూసినట్లే, ఆరెంజ్ ప్రేమికులు శీతాకాలం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. నారింజలో మన శరీరానికి కావలసిన విటమిన్ సి ఉంటుంది. విటమిన్ సి చర్మాన్ని, జుట్టుకు ఆరోగ్యంగా ఉంచుతుంది. చలికాలంలో నారింజ పండ్లను తీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలపడుతుంది. అయితే మధుమేహ వ్యాధిగ్రస్తులు దీన్ని తినాలా వద్దా అనే విషయానికొస్తే చలికాలంలో ఆరెంజ్ జ్యూస్ తాగడం మంచిది కాదంటున్నారు ఎండోక్రినాలజిస్ట్ లు. ఈ జ్యూస్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల షుగర్ వ్యాధిగ్రస్తులకు ఎలాంటి హాని కలగదు. దీని కారణంగా, చక్కెర స్థాయి పెరగదు, అయినా డాక్టర్ సలహా పై మాత్రమే జ్యూస్ తాగాలని చెబుతున్నారు. పండ్ల రసం తాగడం వల్ల శరీరంలో గ్లూకోజ్ స్థాయి మరింత దిగజారుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని ప్రభావితం చేస్తుంది. ఆరెంజ్ జ్యూస్ తాగే బదులు నేరుగా తింటే చాలా మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. నేరుగా తినడం వల్ల ఫైబర్ అందుతుంది, పొట్ట ఆరోగ్యంగా ఉంటుందని చెబుతున్నారు. అంతే కాదు నారింజను నేరుగా తింటే పీచు పదార్థాలు పెరుగుతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. సరైన మొత్తంలో ఫైబర్ తీసుకోవడం వలన జీవక్రియను మెరుగుపరుస్తుందని చెబుతున్నారు. బరువు తగ్గడంలోనూ సహాయపడుతుందట. అందుకే ఆరెంజ్ వంటి పండ్లను జ్యూస్‌గా కాకుండా నేరుగా తింటే మేలు జరుగుతుందని చెబుతున్నారు.

## కొందరికి లివర్ ఎందుకు డ్యామేజ్ అవుతుంది?..


# లివర్ సిర్రోసిస్ అంటే ఏమిటి?



ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా లివర్ సిర్రోసిస్ ప్రాబ్లమ్స్ పెరుగుతున్నట్లు నివేదికలు పేర్కొంటున్నాయి. వరల్డ్ గ్యాస్ట్రోఎంటరాలజీ ఆర్గనైజేషన్ ప్రకారం 2021లో సంభవించిన అత్యధిక మరణాలకు ఇది కూడా ఒక ప్రధాన కారణం. సుమారు 7 లక్షల 80 వేలమంది అప్పట్లో ఈ వ్యాధిబారిన పడ్డారు. ఇండియాలో అయితే ఏటా రెండు లక్షల మందికి లివర్ డ్యామేజ్ సమస్యలు తలెత్తుతున్నాయి. అందుకే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైద్య నిపుణులు చెప్తున్నారు. శరీరంలో ప్రోటీన్ లెవల్స్ బాగా పడిపోవడం, కాలేయ కణాలు దెబ్బతినడంవల్ల వాటి సామర్థ్యం తగ్గిపోవడాన్నే లివర్ సిర్రోసిస్‌గా పేర్కొంటారు. మన దేశంలో లివర్ సంబంధిత అనారోగ్యాలకు ప్రధాన కారణం ఆల్కహాల్ కూడా ఒకటి. దీనికి అడిక్ట్ కావడంవల్ల క్రమంగా సిర్రోసిస్ ప్రాబ్లమ్స్ తలెత్తే చాన్స్ ఉంటుంది. దీంతోపాటు హెపటైటిస్ బి, సి, వంటి వైరల్ ఇన్ఫెక్షన్స్ కూడా కారణం అవుతాయి. కాగా 25 నుంచి 30 శాతం వరకు సమస్యలకు ప్రధాన కారణం మాత్రం ఆల్కహాల్. ఆల్కహాల్ అలవాటులేనివారిలోనూ నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ ప్రాబ్లమ్స్ తలెత్తుతుంటాయి. ఇక లివర్ సిర్రోసిస్ లక్షణాలను త్వరగా గుర్తిస్తే రిస్కు నుంచి బయటపడవచ్చు అంటున్నారు నిపుణులు. దీనిబారిన పడిన వారిలో సాధారణంగా కనిపించే మొదటి లక్షణం తీవ్రమైన అలసట. బాడీలో ప్రోటీన్ లెవెల్స్ పడిపోవడంవల్ల ఇలా జరుగుతూ ఉంటుంది. ఫలితంగా శరీరంలోని వివిధ భాగాల్లో, కాళ్లల్లో వాపు కనిపిస్తుంది. పొత్తికడుపులో లిక్విడ్స్ వంటి పదార్థాలు పేరుకుపోయిన ఫీలింగ్ కలగడం, పొట్ట ఉబ్బినట్లుగా అనిపిస్తుంది. కొన్నిసార్లు వాంతింగ్స్‌తో పాటు నోటి నుంచి బ్లడ్ పడటం గమనించవచ్చు. అంతేకాకుండా లివర్ సిర్రోసిస్ బాధితుల్లో కామెర్ల వ్యాధి తీవ్రం అవుతుంది. కళ్లు పసుపు పచ్చగా మారుతాయి. లివర్ సిర్రోసిస్ కన్ఫామ్ అయితే గనుక మెరుగైన ట్రీట్‌మెంట్ తప్పక అవసరం. ముఖ్యంగా ప్రారంభ దశలో ఉంటే హెపటైటిస్ బి, సి మెడికేషన్స్‌తో దీనిని కంట్రోల్ చేయవచ్చు. అలాగే మద్యపానం లేదా ఆల్కహాల్ వల్ల కలిగిన లివర్ డిసీజెస్‌ను చికిత్స ద్వారా నివారించవచ్చు. ఇక లివర్ డ్యామేజ్ అయితే మాత్రం మందులతో తగ్గదు. ఇలాంటప్పుడు లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ సర్జరీ తప్ప మరో మార్గం లేదంటున్నారు వైద్య నిపుణులు చెప్తున్నారు. అలా కాకుండా లివర్ డ్యామేజ్‌కు ముందే వ్యాధిని గుర్తించి ట్రీట్మెంట్ తీసుకుంటే 80 శాతం వరకు మెడికేషన్స్ ద్వారా కోలుకునే చాన్స్ ఉంటుంది.

## బరువును తగ్గించే హార్మోన్..

# దీన్ని ఎలా కంట్రోల్ చేయాలంటే...



ఆకలిని తగ్గించడంలో, శరీర బరువును నియంత్రించడంలో లెప్టిన్ హార్మోన్ ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఈ హార్మోన్ కొవ్వు కణాల ద్వారా ఉత్పత్తి అవుతుంది. శరీరంలో కొవ్వు ఎక్కువగా పెరిగినప్పుడు ఈ హార్మోన్ మెదడుకు కొన్ని సంకేతాలను పంపిస్తుంది. అప్పుడు ఆకలిని తగ్గించేందుకు సంపూర్ణత్వ అనుభూ తిని కలిగిస్తుంది. లెప్టిన్ హార్మోన్ తక్కువగా ఉన్నవారు స్థూలకాయం సమస్యతో బాధపడే అవకాశం ఉంది. లెప్టిన్ హార్మోన్ తక్కువగా ఉత్పత్తి అయ్యే వారిలో ఎక్కువగా ఆకలి వేయడంతో వారు అతిగా తినాల్సి వస్తుంది. లెప్టిన్ హార్మోన్ మెదడుకి సంకేతాలు పంపినప్పుడు మెదడులోలో ఉండే హైపోథాలమస్ మనిషి ఆకలిని, జీవక్రియను నియంత్రిస్తుంది. లెప్టిన్‌ను కొవ్వు కణాలు రక్తప్రవాహంలోకి విడుదల చేయడం ద్వారా అది మెదడుకు చేరుకుని హైపోథాలమస్‌లోని గ్రాహకాలను కలుస్తుంది. అప్పుడు శక్తి వ్యయాన్ని పెంచి, ఆకలిని తగ్గించు క్యాస్కేడ్‌ను ప్రేరేపిస్తుంది. అలాగే లెప్టిన్ బరువును కంట్రోల్ చేయడంలో ముఖ్యమైనపాత్ర పోషిస్తుంది. లెప్టిన్ రెసిస్టెన్స్ ఉన్నప్పుడు ఎనర్జీ హొమియోస్టాసిస్‌లో అసమతుల్యతలు ఏర్పడతాయి. అప్పుడు వెయిట్ ని సులువుగా కంట్రోల్ చేయలేం. ఇక అప్పుడప్పుడు లెప్టిన్ సెన్సిటివిటీకి గురవుతుంది. లెప్టిన్ హార్మోన్ పై అనేక కారకాలు ప్రభావితం చూపిస్తాయి. లెప్టిన్ సిగ్నలింగ్‌ను అధిక బరువు, దీర్ఘకాలిక ఇన్ఫ్లమేషన్, చెడు ఆహార అలవాట్లు దెబ్బతీస్తాయి. అంతే కాదు ఒత్తిడి, నిద్రలేమి, కొన్నిరకాల మెడిసిన్ వాడడం వలన లెప్టిన్ సెన్సిటివ్ గా మారుతుంది. లెప్టిన్ హార్మోన్ ను బ్యాలెన్స్ చేయాలనుకుంటే మనం తీసుకునే శుద్ధి చేసిన పిండి పదార్థాలను, చక్కెర శాతాన్ని తగ్గించాలి. విటమిన్లు, ఫైబర్, ప్రోటీన్లు, మినరల్స్, ఆరోగ్యకరమైన కొవ్వు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి. అలాగే హై-ఇంటెన్సిటీ ఇంటర్వెల్ ట్రైనింగ్, నిత్యం వ్యాయామం, చేయడం ద్వారా లెప్టిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది.

# ఈ ఆహారంతో తగ్గనున్న హృద్రోగ ముప్పు



గతంలో వృద్ధుల్లో కనిపించే హృద్రోగాలు ఇప్పుడు మూడు పదుల వయసులోనే ముప్పేట దాడి చేస్తున్నాయి. మారిన జీవన శైలి, ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం వంటి కారణాలతో చిన్న వయసులోనే గుండె పోటు ఘటనలు పెరుగుతున్నాయి. అయితే సమతులాహారం, మొక్కల ఆధారిత ఆహారం, పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, మితంగా ప్రాసెస్ చేసిన ఆహారాలతో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇక అసంతృప్త కొవ్వులు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభించే నట్స్, సీడ్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి చెడు కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను తగ్గించి హృద్రోగ ముప్పును తగ్గిస్తాయి. గోధుమలు, ఓట్స్, బ్రౌన్ రైస్, క్వినోవా వంటి తృణధాన్యాలతో కొలెస్ట్రాల్ తగ్గి ఆరోగ్యకరమైన బరువును మెయింటైన్ చేయవచ్చు. సలాడ్స్ వంటి డిష్‌లతో పాటు బ్రెడ్, పాస్తా, రైస్ రూంలో ఈ తృణధాన్యాలను తీసుకోవచ్చు. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునేందుకు ఈ ఫుడ్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలి

# జ్వరంతో బాధపడేవారు అరటి పండును తినవచ్చా..?



చలికాలంలో వాతావరణం మార్పుల తీవ్రమైన జర్వంతో బాధ పడుతుంటారు. దీని కారణంగా వారు ఆహారాలను దూరం పెట్టాలి. ఆ సమయంలో ఏ ఆహారం తీసుకున్నా టేస్ట్ కూడా తెలియదు. ఫీవర్ ఎక్కువగా ఉన్నప్పుడు.. అరటి పండును తీసుకోవచ్చా? లేదా? అనే సందేహం చాలా మందికి ఉంటుంది. మరి ఆరోగ్య నిపుణులు ఏమి చెబుతున్నారో ఇక్కడ తెలుసుకుందాం.. సాధారణంగా జ్వరం వచ్చినవారు అరటి పండ్లను తింటుంటారు. అయితే, నిపుణులు కూడా తీసుకోవచ్చని తెలిపారు, దీనిలో ఎలాంటి దిగులు అవసరం లేదని వారు అంటున్నారు. ఎందుకంటే అరటి పండ్లలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇది తినడం వలన రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అంతే కాకుండా రోగ నిరోధన శక్తి మెరుగుపడటం వల్ల జ్వరం కూడా త్వరగా తగ్గుతుంది. ఫీవర్ వచ్చిన వారు అరటి పండ్లను తినవచ్చు. జలుబు సమస్యతో బాధ పడే వారు.. ఈ అరటి పండ్లు తినకుండా ఉంటే చాలా మంచిదని తెలిపారు. ఎందుకంటే ఇందులో అధికంగా శ్లేష్మం ఉత్పత్తి అవుతుందని చెబుతున్నారు. అంతే కాదు జలుబుతో పాటు దగ్గు సమస్య కూడా వస్తుందని చెప్పారు. కాబట్టి జ్వరంతో ఉన్నవారు మాత్రమే అరటి పండ్లను తీసుకోవాలి. ఫీవర్ కాకుండా ఇతర సమస్యలతో బాధ పడే వారు బనానాని తీసుకోకుండా ఉంటేనే మంచిది.


# వామ్మో.. బెల్లం తింటే ఇన్ని లాభాలున్నాయా ?



ఇప్పుడంటే పంచదార అందరికీ అలవాటైపోయింది కానీ.. ఒకప్పుడు తీపి అంటే బెల్లమే. పంచదారకు ఆరోగ్యకర ప్రత్యామ్నాయం ఇదేనంటారు నిపుణులు. పంచదార పక్కా రిఫైన్డ్ ఆహారం. పోషకాలన్నీ తొలగిపోయి, రుచి మాత్రమే మిగిలేలా శుద్ధి చేసిన పదార్థం. బెల్లం అలా కాదు బెల్లంలో కొంత పీచు ఉంటుంది. జీర్ణాశయానికి సాయపడుతూ, మలబద్ధకాన్ని పోగొడుతుంది. ఇందులోని జింక్, సెలీనియం ఒంట్లోని వ్యర్థాలను వదిలించే డీటాక్స్‌లా పనిచేస్తాయి. కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కఫ సంబంధ వ్యాధులకు చెక్ పెట్టి, ఊపిరి తిత్తులకు బెల్లం మేలు చేస్తుందనీ చెబుతారు. శీతకాలంలో గోరువెచ్చని నీటిలో చెంచాడు బెల్లం తీసుకుంటే జలుబు, దగ్గు, గొంతునొప్పి లాంటి సమస్యలు రావని అంటారు. రామనవమికి దాన్ని ఓ సంప్రదాయంగా కూడా మార్చారు. బెల్లంతో పాటు కాస్త అల్లం, నువ్వులు, నెయ్యి కలిపిన మిఠాయి అమృతంతో సమానమట. దీంతో కీళ్ల నొప్పులు తగ్గుతాయని చెబుతారు. ఐరన్ లాంటి పోషకాలూ అందుతాయి. రక్తపోటును తగ్గించే గుణం, రక్తాన్ని శుద్ధి చేసే లక్షణం, కడుపుబ్బరాన్ని నియంత్రించే స్వభావమూ బెల్లానికి ఉంది. భోజనం తర్వాత మిఠాయి తీసుకునే అలవాటు ఉన్నవారు, చిన్న బెల్లం ముక్క నోట్లో వేసుకుంటే మేలు. అలాగని అధిక మోతాదులో తీసుకుంటే షుగర్ లెవల్స్ పెరిగిపోతాయి జాగ్రత్త!

## చలికాలంలో కళ్లలో నీళ్లు

# ఎందుకు వస్తాయి.. కారణం అదేనా ?



కళ్లలో నీరు కారడం మంచిదే కానీ ఎక్కువ నీరు కారడమే సమస్య అంటున్నారు నిపుణులు. కళ్ళ నుండి నీరు వచ్చినపుడు కళ్ళలో ఉన్న మురికి తొలగిపోతుందని, కళ్లకు తేమను అందిస్తాయని అంటున్నారు. ఈ ప్రక్రియ మొత్తం కళ్లలో ఉండే లాక్రిమల్ గ్రంథి ద్వారా జరుగుతుంది. ఈ లాక్రిమల్ గ్రంథి కళ్లకు కవచంగా పనిచేస్తుంది. నిజానికి లా క్రిమల్ గ్రంథి కళ్ళకు తేమను అందిస్తూ ఆవిరైపోతుంది. అందుకే కళ్ళ నుంచి నీరు కారుతుంది. కొందరికి అతిశీతల వాతావరణంలోకి వెళ్లినప్పుడు, వారి కళ్లలో నీళ్లు వస్తాయి. వాస్తవానికి, చల్లని గాలి కళ్ళుపొడిగా మారడానికి కారణమవుతుంది. వాటిని రక్షించడానికి కన్నీళ్లను ఉత్పత్తి చేయడానికి మెదడుకు సిగ్నల్ అందుతాయి. చలికాలంలో కళ్లలో నీరు కారడం సర్వసాధారణం. అయితే ఉష్ణోగ్రత తగ్గినప్పుడు కళ్లలో నీళ్ల కారడం ప్రారంభించినప్పుడల్లా కొన్ని చిట్కాలను పాటించండి.

1. చల్లని వాతావరణంలో కప్పుకోవాలి.
2. అవసరం లేనప్పుడు చల్లని వాతావరణంలో బయటకు వెళ్లండి.
3. బయటకు వెళ్లే ముందు గాగుల్స్ లేదా సన్ గ్లాసెస్ ధరించేలా చూసుకోండి.
4. కెమికల్ ఫ్రీ ఐ డ్రాప్స్ ఉపయోగించండి.
5. కళ్లలో కొన్ని చుక్కల రోజ్ వాటర్ వేయవచ్చు. చాలా మంది ప్రజలు డ్రై ఐస్ సమస్యతో బాధపడుతున్నారని తేలింది. అయితే వారికి దాని గురించి కూడా తెలియదు. వారు తరచుగా కళ్లలో నీరు రావడం సాధారణమని భావిస్తున్నారు. మీకు పొడి కళ్లు ఉంటే ఈ సమస్యలను ఎదుర్కోవచ్చు.

## అవసరానికి మించి మందులు వాడుతున్నారా..

# అయితే మీకు ఈ సమస్యలు తప్పవు!



అవసరానికి మించి మందులు వాడటాన్నే 'పాలిఫార్మసీ' అంటారు. ఏ ప్రిస్క్రిప్షన్ లేకుండా.. ఒకేసారి నాలుగైదు రకాల ఔషధాలు వేసుకుంటున్నామంటే అది పాలిఫార్మసీ కిందికే వస్తుంది. దీనివల్ల మరిన్ని వైద్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. జీవనశైలిలోనూ ప్రతికూల మార్పులు వస్తాయి. ఒక మందు మరో మందుతో కలవడం వల్ల ముప్పు పెరుగుతుంది. పాలిఫార్మసీ.. మామూలుగా ఒక మందు బదులుగా మరో మందు వాడితే వచ్చే సాధారణ రియాక్షన్ లాంటిది కాదు. ఇది శరీరంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆ ఔషధాలు క్రమంగా ఆ వ్యక్తి శరీరంపై సమర్థంగా పని చేయవు. ఇదో వృథా వ్యయం కూడా. ట్రైసైక్లిక్ యాంటీడిప్రెసెంట్స్, ఓపియాయిడ్ అనల్జీసిక్స్, క్యాల్షియం సప్లిమెంట్లు, మొదటి తరం యాంటీహిస్టమైన్స్, వెరాపమిల్ లేదా డిలిటియాజెం లాంటి మందులు మలబద్ధకానికి కారణమవుతాయి. నోరు, కండ్లు పొడిబారడాన్ని ఓరల్ పాలిఫార్మసీ అంటారు. డైయూరిటిక్స్, డీకంజెస్టెంట్స్, యాంటీహిస్టమైన్స్ మందులు కండ్లను పొడిబారుస్తాయి. పెద్దల్లో నోరు పొడిబారడం సాధారణం. పాలిఫార్మసీ దాన్ని మరింత తీవ్రం చేస్తుంది. నోరు పొడిబారడం- డ్రైమౌత్ సిండ్రోమ్ లేదా జిరోస్టోమియా సమస్య గుండె రక్తనాళాల మందులు, సెడేటివ్స్, యాంటీడిప్రెసెంట్స్, సెంట్రల్ అనల్జీసిక్స్, యాంటాసిడ్స్ మొదలైన వాటివల్ల వస్తుంది. పెద్దల్లో పోషకాల సమస్యలు కూడా సహజంగా వచ్చేవే. పాలిఫార్మసీ వాటికి తోడవుతుంది. 75 ఏండ్లు దాటిన పెద్దల్లో పాలిఫార్మసీ, పోషకలేమికి సంబంధం ఉందని కొన్ని అధ్యయనాలు పేర్కొన్నాయి. ఒకే సమయంలో వివిధ రకాల మందులు వేసుకోవడం వల్ల ఆహార చక్రం దెబ్బతింటుంది. జీవక్రియలపైనా వేటు పడుతుంది. దీంతో పోషకాల సమస్య తలెత్తుతుంది. పాలిఫార్మసీ పెద్దల్లో మూత్రం ఆపుకోలేకపోయే ఇబ్బందికి దారితీస్తుంది. హార్మోన్ రీప్లేస్‌మెంట్, యాంటీసైకోటిక్స్, బెంజోడయాజెపైన్స్, యాంటీడిప్రెసెంట్స్ మొదలైన మందులు ఈ సమస్యకు కారణమవుతాయి. మందుల కారణంగా పెద్దల్లో తలతిప్పడం సహజమే. అయితే, మందులు ఎక్కువయ్యే కొద్దీ ఈ సమస్య ఇంకా తీవ్రమవుతుంది. కేంద్రనాడీ మండల రుగ్మతలకు వాడే మందుల కారణంగాఈసమస్య తలెత్తుతుంది. గుండె రక్తనాళాల సమస్యలు, నిద్రలేమి,కుంగుబాటు, ఆందోళన లాంటి మానసిక సమస్యల చికిత్సకు వాడేమందులు దీనికి కారణాలు. డయాబెటిస్ ఉన్న పెద్దలు మోతాదుకు మించి మందులు వేసుకోవడం వల్ల హైపోగ్లైసీమియా ముప్పు అధికం. చక్కెర స్థాయులు అవసరమైన దానికంటే తక్కువ కావడమే హైపోగ్లైసీమియా. యాంటీహిస్టమైన్స్, ఓపియాయిడ్ అనల్జీసిక్స్, ఆక్సిబ్యుటినిన్ లాంటివి జ్ఞాపకశక్తి సమస్యలకు కారణమవుతాయి.

## మల్టీవిటమిన్ సప్లిమెంట్‌తో

# జ్ఞాపక శక్తి పదిలం

ప్రతిరోజూ ఓ మల్టీవిటమిన్ ట్యాబ్లెట్ తీసుకుంటే జ్ఞాపక శక్తి, థింకింగ్ స్కిల్స్ మెరుగవుతాయని మాస్ జనరల్ బ్రిఘమ్ నిర్వహించిన తాజా పరిశోధన వెల్లడించింది. మల్టీవిటమిన్ సప్లిమెంట్స్, కకోవా ఎక్స్ట్రాట్స్ పై విస్తృతంగా చేపట్టిన అధ్యయనంలో కీలక వివరాలు వెలుగుచూశాయి. ప్రపంచవ్యాప్తంగా5. 5 కోట్ల మంది అల్జీమర్స్, డిమెన్షియా వంటి వ్యాధుల బారినపడుతున్న క్రమంలో వైద్య చికిత్స లపై తీవ్ర ప్రభావం చూపనుంది. వయో వృద్ధుల్లో జ్ఞాపకశక్తి క్షీణించడం ప్రధాన ఆరోగ్య సమస్యగా పరిణమించిందని, రోజూ మల్టీవిటమిన్ సప్లిమెంట్ తీసుకోవడం ద్వారా కాగ్నిటివ్ ఏజింగ్ నెమ్మదిస్తుందనిఅమెరికన్ జర్నల్ ఆఫ్‌క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురితమైన అధ్యయనం వెల్లడించింది.

# హైబీపీ అదుపులో ఉండేందుకు వీటిని దూరంగా పెడితే చాలు..



ప్రస్తుతం ప్రతీ ఐదుగురిలో ఒకరు హై బీపీతో బాధ పడుతున్నారు. ఈ సమస్య పెరిగినప్పుడు తలనొప్పి, శ్వాసతీసు కోవడంలో ఇబ్బంది, గుండె దడ, తికమక పడటంవంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాగే ఈ సమస్య ఎక్కువైతే మెదడులో రక్తనాళాలు చిట్లిపోయి పక్షవాతం కూడా వచ్చే అవకాశం ఉంది. కళ్లు కూడా దెబ్బతింటాయి. హైపర్ టెన్షన్‌ను అదుపులో పెట్టుకోవడానికి ఆరోగ్యకరమైన ఆహారంతో పాటు కొన్ని అలవాట్లతో ఈజీగా అదుపు చేయవచ్చు.

1. భోజనం చేసిన తర్వాత వాకింగ్ చేయడం వల్ల రక్త పీడనం సాధారణ స్థితిలో ఉంటుంది. రోజు 15 నిమిషాల పాటు వ్యాయామాలను చేయటం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది.
2. మీ కుటుంబంలో ఎవ్వరికైనా హైబీపీ ఉంటే మీరు ఉప్పు వంటకాలలో ఉప్పు తగ్గించండి. తీసుకునే ఆహారంలో అవసరమైతే ఒక చిటికెడు ఉప్పును వేసుకోకండి. ఎక్కువ రుచికోసం ఉప్పుకు బదులుగా నిమ్మరసం, వెల్లుల్లి, మిరియాలు వంటివి తీసుకోవచ్చు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**